నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
10 సెప్టెంబరు 2017

ప్రకృతి ప్రసాదించిన వరం
ఓజోన్ పొర



చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

ఏపీ, టీఎస్ లో అసెంబ్లీ సెగ్మెంట్ల పెంపు ఉండవని ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్ లాల్ తేల్చి చెప్పారు. కామెంట్ ప్లీజ్ సార్!

నిజం చెప్పారు. 2002లో చేసిన 84వ రాజ్యాంగ సవరణ ప్రకారం 2026 వరకూ పునర్విభజనకు అవకాశం లేదు. అది ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులకు తెలియదంటారా? కాని ఆ మాట చెబితే పార్టీలోకి వలసలు ఎలా వస్తాయి. ఇతర పార్టీల్లో కీలకంగా ఉండి, వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఆశించే వారు ఆ ఆశతో, హామీతో అధికార పార్టీలోకి చేరారు. అలా వచ్చిన వారికి ఇది చేదు వార్త. ప్రజలకు వచ్చిన నష్టం ఏమీ లేదుకదా. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం, ఏపీలోని అసెంబ్లీ స్థానాలు 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 153కు పెరగాల్సి ఉంది. అధికారి అధికారికంగా చెప్పారు. మరి అధికార పార్టీ నేతలు ఏమంటారో చూద్దాం.

మోదీ బర్త్‌డే.. ఆదివారం బడికి రావాల్సిందేనట. యోగి గర్నమెంట్ హుకుం జారీ చేసిందంట. ఇదెక్కడి న్యాయం సార్?

పోయే కాలం. ఈ నెల 17న మోదీ జన్మదినం కాగా, ఆ రోజు ఆదివారం అయింది. ఆదివారం నాడు పుట్టిన రోజు వేడుకలు అన్ని పాఠశాలల్లో జరపాలని భావించిన ప్రభుత్వం, ఆ రోజు పాఠశాలలు తెరచివుంటాయని, విద్యార్థులు విధిగా హాజరు కావాలని ఆదేశాలిచ్చింది. ప్రతి ఒక్కరూ తప్పకుండా స్కూలుకు వచ్చి వేడుకల్లో పాలు పంచుకోవాలని రాష్ట్ర విద్యా మంత్రి అనుపమా జైస్వాల్ ఈ ఉత్తర్వు జారీ చేశారు. ఇది తొందరపాటు చర్య. నాయకుల పుట్టిన రోజు వేడుకల్లో తప్పకుండా పాల్గొనాలని ఆదేశించడం పద్ధతి కాదు. స్వతంత్ర భారతంలో ఇప్పటి వరకు ఏ ప్రధాని వేడుకలు ఇలా జరిగిన దాఖలాలు లేవు. అధికార పార్టీపై ఎప్పుడెప్పుడు విరుచుకు పడదామా అని చూసే ప్రతిపక్షాలకు ఛాన్స్ ఇవ్వడమే.

పెళ్లికి ముందు దరఖాస్తు చేసుకుంటే పిల్లలు పుట్టాక కరుణించిన కల్యాణలక్ష్మి .ఇలా ఉంది తెలంగాణ సర్కార్ తీరు. కామెంట్ ప్లీజ్!

ఇక్కడ తప్పు పట్టాల్సింది ప్రభుత్వాన్ని కూడా కాదు. అధికారుల అలసత్వాన్ని. ఇక్కడ ఒక్కటి సంతోషించాల్సిన విషయం ఉంది. కళ్యాణ లక్ష్మి పథకం అమలవుతుంది. అధికారుల అలసత్వమో.. నిధుల లేమో కాని ఆలస్యం అయింది. కాకాపోతే కాస్త ఎక్కువ ఆలస్యం. ఆడపిల్లల పెళ్లి తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో పెళ్లి ఖర్చుల కోసం ఈ పథకం ప్రవేశపెట్టగా నిధుల మంజూరులో జాప్యం జరుగుతుందనే దానికి చక్కని ఉదాహరణ. మనీ అందిందా లేదా అనే దాని కన్నా. బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రులకు ఆడపిల్లలు భారం కాకూడదని పెట్టిన పథకం ఇది. కాని వారికి మాత్రం భారం తప్పలేదు. అంటే పథకం ఉద్దేశ్యం నెరవేరలేదనేది ఇక్కడ మరో ప్రధాన అంశం. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలి.

సార్..కర్ణాటకలో తెలుగు విద్యార్థులపై దాడులు చేస్తున్నారట..ఇదెక్కిడి న్యాయం?

సరైంది కాదు. ఇటీవలి కాలంలో దేశంలో ప్రాంతీయ భావజాలం పెరిగి పోతుంది.నేను నాదేశం అనే ధోరణి సన్నగిల్లుతోంది.అందుకు ఈ సంఘటన ఓ నిదర్శనం. ఐబీసీఎస్, ఆర్ఆర్బీ పరీక్షలను రాసేందుకు వెళ్లిన తెలుగు అభ్యర్థులు, ఇతర రాష్ట్రాల వారిని కన్నడ సంఘాలు అడ్డుకున్నాయి. హుబ్లీలో బ్యాంకు పరీక్షలు రాసేందుకు వెళ్లిన తెలుగువారిని కర్రలతో కొట్టి, రైల్వే స్టేషన్ ఎదుట ధర్నాకు దిగిన కన్నడిగులు... స్టేషన్ లోనే అనేక మందిని నిర్బంధించారు. ఇంతకన్నా అన్యాయం మరోటి ఉండదు. ప్రజాస్వామ్యదేశం మనది.ఇలాంటి సంఘటనలు అవాంఛనీయం. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలి. ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి. చూసి చూడనట్లు వదిలేస్తే..ప్రజాస్వమ స్ఫూర్తిగే గొడ్డలి పెట్టుగా మారే ప్రమాదం ఉంది.

సార్..ఆదిలాబాద్ జిల్లాలో వసతి గృహ బాలికలు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనకు భాధ్యత ఎవరిది?

ఇంకెవరిది వందశాతం వసతి గృహ పెద్దలదే. ఆదిలాబాద్ జిల్లాలోని లక్సెట్టిపేట బాలికల వసతి గృహంలో విద్యనభ్యసిస్తున్న గ్రామీణ బాలికలు శిరీష, సాయి నిధిలు హాస్టల్ లో బాత్రూంలు క్లీన్ చేసే యాసిడ్ తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. సీనియర్ విద్యార్థినుల ర్యాగింగ్ వల్లే వారు ఆత్మహత్యాయత్నం చేసినట్టు తెలుస్తోంది. ఇక్కడ గమనించాల్సిందే ఏమిటంటే.. ర్యాగింగ్ అనేది నేరం. అలాంటిది జరగుతున్నా వసతి గృహ అధికారులు దృష్టికి రాలేదంటే ..వారు ఏమేరకు విధులు నిర్వహిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక వసతి గృహాల్లో ఉండేది బడుగులే. కాబట్టి కొంత చులకన భావన కూడా ఉంటుంది. అలాంటి భావనే ఈరోజు ఈ సంఘటనకు కారణమని అనుకుంటున్నా. ఇకనైన ఉన్నత స్పంధించి భాద్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడం ద్వారా, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూడాలి.

సార్..ప్రభుత్వ టీచర్లు తమ పిల్లల్ని ప్రైవేటు స్కూళ్లలో చదివిస్తున్నారు... ఇది న్యాయమా? అని హోం మంత్రి నాయిని ప్రశ్నిస్తున్నారు. కామెంట్ ప్లీజ్!

100శాతం న్యాయం కాదు..కాని పాలకులు పిల్లలు ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్నారా అనేది మంత్రి నాయిని గారు చెప్పాలి. యధారాజా తధా ప్రజ అంటారు. పాలకులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లో చదివిస్తూ..ఈ ప్రశ్న వేస్తే బాగుంటుంది. తమకో న్యాయం ప్రభుత్వ టీచర్లకో న్యాయమా అనేది మంత్రి గారు చెప్పాలి. ఆడలేక మద్దెలోడు అన్నట్లు.. పాఠశాలలను సక్రమంగా నిర్వహించలేక, సరైన వసతులు కల్పించలేక వాటిని నిర్వీర్యం చేస్తుంది పాలకులు. అయినా ప్రస్తుతం ప్రభుత్వ బడులల్లో చదువుతుంది బడుగుల పిల్లలే.అందుకే అందిరికి అవంటే చిన్నచూపు.ముందు పాలకుల ధోరణి మారాలి. అప్పుడ టీచర్లు మారుతారు. లేదంటే ప్రజలే తిరగబడతారు.

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

సెటైర్

నేను సైతం..!

ఏంటి నేనేమి తక్కువ తిన్నానా? నేను దీక్ష చేస్తా. మావూరికి మంచి జరగడం కోసం నేను దీక్ష చేస్తా. కాదు చేస్తున్నా.. నీకేమైనా అభ్యంతరమా చెప్పు.. అంటూ నిలదీశాడు మావాడు. చెప్పానుకదా....నాకు అత్యంత ఇష్టమైన టీకొట్టు దగ్గరకు వెళ్లడం..టీ తాగడం.. అక్కడ చర్చకు వచ్చే లోకాభిరామాయణం వినడం చాలా ఇష్టమని. ఎప్పటిలాగే ఇవ్వాల కూడా ఉదయం వాకింగ్ పూర్తి చేసుకుని అక్కడకు వెళ్లా. నాకంటే ముందు వచ్చాడు మావాడు. ఇద్దరం కలువక వారం రోజులు అవుతుంది. ఈ రోజు కలిశాడు. నన్ను చూడగానే వాడిలో ఏదో పూనకం వచ్చినట్లుంది. నేను చేస్తా అంటూ మొదలెటాడు. అంతే కాదండోయ్ వాడి వేషధారణలో మార్పు ఉంది. వాడి మాటలకు వాడి వేష ధారణకు ఏదో లింక్ ఉందనిపించింది. దీక్ష ఏంటి? ఎందుకు దీక్ష చేయాలి అనుకుంటున్నావు అని అడిగా. మా ఊరి కోసం అన్నాడు. అబ్బో సమాజ సేవన్నమాట అని మనసులో అనుకుని..ఇంతకీ ఏమి దీక్ష అని అడిగా.. వాడు నావైపు అదోలా చూశాడు. ఏంటి వెటకారంగా ఉందా ?.. అని సీరియస్‌గా అన్నాడు. అయ్యో అదేం లేదురా. నిజంగానే అడుగుతున్నా. అని కాస్త భయపడ్డ ధోరణిలో సమాదానం చెప్పా. లేదంటే వాడు రెచ్చి పోతాడు మరి. అంతే మావాడు కాస్త మెత్తబడి మెల్లగా చెప్పాడు. సత్యాగ్రహ దీక్ష అన్నాడు. నాకు నవ్వొచ్చింది. సత్యాగ్రహ దీక్షా అంటబ క్వశ్చన్ మార్క్ ఫేస్ పెట్టా. అవును అన్నాడు. అసలు సత్యాగ్రహ దీక్ష అంటే తెలుసా అని అడిగా. తెలుసు ఎందుకు తెలియదు అన్నాడు. ఇంకేమి చెప్పాలో అర్థం కాలేదు. మళ్లీఇ వాడే మాట్లాడాడు.చూడూ సత్యాగ్రహ దీక్ష చేసింది గాంధీ గారు.అందుకే ఆయన లాగే పంచకట్టుతో తిరుగుతున్నా వారం రోజులుగా. కనిపించడంలేదా? అని ప్రశ్నించాడు. అంటే వారం రోజులుగా తమరు శాంతి అహింసా మార్గాన్ని అనుసరిస్తున్నారా? సత్యమార్గేన్నే ముందుకు పోతున్నావా? అని అడిగా. దానికి దీనికి ఏంటి సంబంధం..? అన్నాడు మావాడు. ఇక వాడి అమాయకత్వానికి నాకు నవ్వు ఆగలేదు. బిగ్గరగా నవ్వేశా.మావాడికి కోపం నశాళానికి ఎక్కింది.ముందు నవ్వు ఆపుతావా అంటూ అరిచాడు. సారీరా..సత్యాగ్రహ దీక్ష అంటే గాంధీ గారిలాగా డ్రెస్ వేసుకోవడం కాదురా. అదో గొప్ప సత్యవ్రతం. సత్యం అహింస మేళవించి..ఒక చెంప కొడితే మరో చెంప కొట్టమని చెప్పగలిగేంత సహనంతో కూడుకున్నది. అందుకే డ్రెస్ మార్చి సత్యాగ్రహ దీక్షఅంటే నవ్వొచ్చింది. మరో సారి సారీ ఆన్నా.. నా మాటలతో మావాడి ముఖం కాస్త పాలిపోయింది. తెలియకుండా సత్యాగ్ర దీక్ష అన్నందుకు కావచ్చు. సరేలే ఇంతకు దీక్ష లక్ష్యం ఏంటి అన్నాను. మా ఊరిలో తాగునీరు లేక జనం నానా అవస్థలు పడుతున్నారు. రక్షిత తాగునీటికోసం దీక్ష చేస్తున్నా అన్నాడు. నాకు మళ్లీ నవ్వొచ్చింది కాని..మావాడు బాధ పడతాడని తమాయించుకున్నా. అవునురా గుతుప ఎవడిదో బర్రె వాడిది అనే రోజులు ఇవి. నువ్వు ఏదో బాపూలాగా పంచె కట్టుకుంటే పాలకులు

అధికార పార్టీ ఎమ్మెల్యేలు పెంచితే అవుతాయి. ప్రతిపక్షాలు పెంచినా కావు.. అలా అయ్యేదుంటే.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలంతా ఏదో ఒకటి పెంచుకుని తమ నీయోజక వర్గంలో సమస్యలు పరిష్కరించుకోలేరా ఏంది.. అని ప్రశ్నించా. అంతేకాదురా ప్రస్తుతం దీక్షలు కూడా రాజకీయాల్లో భాగమై పోయాయి. ప్రతిపక్షాలు చేసేంది ప్రచారం కోసం. అధికార పక్షం చేస్తే ప్రతిపక్షాలను ఇరుకున పెట్టండం కోసం అంతే. కాబట్టి నీవు దీక్ష విరమించు.సమస్య పరిష్కారం కావాలంటే ఊరి ప్రజల్లో చైతన్యం తెచ్చి, ప్రభుత్వకార్యక్రమాల కోసం ఊర్లోకి వచ్చే అధికారులను నిలదీయించు.

పట్టించుకుంటారంటావా? అధికారులు స్పందిస్తారా? నీది వృధా ప్రయాస కాకపోతే అన్నా. ఎందుకంటే మావాడు తెలిసి చేసినా తెలియక చేసినా.. అతని సామాజిక బాధ్యత నాకు నచ్చింది. అందుకే వాడు అసలు ఆలా దీక్ష చేయాలన్న నిర్ణయానికి ఎందుకు వచ్చాడో తెలుసుకోవాలనిపించింది. అవున్రా.. సమస్యల పరిష్కారం కోసం ధర్నాలు, బందులు చేసే రోజుల్లో ఇలా దీక్ష చేస్తే సమస్య.లు పరిష్కారం అవుతాయని ఎందుకు అనిపించింది అని అడిగా..ఏంటి నీకు తెలీదా.. మొన్న పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామ సుందర శివాజి స్టేట్ మెంట్ అన్నాడు. వాడే కలుగచేసుకుని శ్రీకాకుళం జిల్లా పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ తాను చేపట్టిన గెడ్డం దీక్షను శినివారం (9వ తేదీ) ముగిస్తానని ప్రకటించిన సంగతి తెలీదా? జిల్లాలో ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌కు నిధులు మంజూరు కోసం తన అనుచరులతో కలిసి ఏప్రిల్1న గెడ్డం దీక్ష మొదలుపెట్టిన శివాజీ, రిజర్వాయర్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతోపాటు, 466కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో దీక్షను విరమిస్తున్నట్లు ప్రకటించారు. తిరుపతి వెళ్లి గెడ్డం తీసివేస్తానని శివాజీ చెప్పారు కూడా..అంటూ చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే గడ్డం దీక్ష చేపడితో కోట్లు మంజూరు చేసిన సీఎం, నేను సత్యాగ్రహ..కాదు కాదు గాంధీలాగా వేషధారణ దీక్ష చేపడితే రక్షిత మంచినీటి పథకం మంజూరు చేయడా అని ప్రశ్నించాడు. నాకు వాడి అమయాకత్వానికి నవ్వాలో ఏడ్వాలో అర్థం కాలేదు. ఒరేయ్ ఆయన ఎమ్మెల్యే.. అందులో అధికార పార్టీ. ఆయన తుమ్మినా దగ్గినా వార్త అవుద్ది. అధికారులు స్పందిస్తారు. అంతే కాదు సీఎం సైతం ఆలోచిస్తారు. మరి నువ్వు ఏపార్టీ. కనీసం మీవూరికి సర్పంచ్ కూడా కాదు. నీవు ఇలా డ్రెస్ మార్చుకుంటే..జనం వీడికేదో పిచ్చి పట్టిందని నవ్వుకుంటారు తప్ప, ఎవరూ పట్టించుకోరు.. సమస్యలు పరిష్కారం కావు అన్నా. పోనీ గడ్డం పెంచితే అవుతాయా అంటూ ప్రశ్నించాడు మావాడు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు పెంచితే అవుతాయి. ప్రతిపక్షాలు పెంచినా కావు.. అలా అయ్యేదుంటే.. ప్రతిపక్ష ఎమ్మెల్యేలంతా ఏదో ఒకటి పెంచుకుని తమ నీయోజక వర్గంలో సమస్యలు పరిష్కరించుకోలేరా ఏంది.. అని ప్రశ్నించా. అంతేకాదురా ప్రస్తుతం దీక్షలు కూడా రాజకీయాల్లో భాగమై పోయాయి. ప్రతిపక్షాలు చేసేంది ప్రచారం కోసం. అధికార పక్షం చేస్తే ప్రతిపక్షాలను ఇరుకున పెట్టండం కోసం అంతే. కాబట్టి నీవు దీక్ష విరమించు.సమస్య పరిష్కారం కావాలంటే ఊరి ప్రజల్లో చైతన్యం తెచ్చి, ప్రభుత్వకార్యక్రమాల కోసం ఊర్లోకి వచ్చే అధికారులను నిలదీయించు. లేదంటే మీడియా దృష్టిలో పడేవిందంగా....ఏదైనా ఆందోళన కార్యక్రమం చేపట్టు అని చెప్పా.. మావాడికి జ్ఞానోదయం అయిందో లేదో కాని సరే వస్తా అంటూ వెళ్లిపోయాడు. ఇంక నాకేం పని నేను ఇంటిదారి పట్టా..!

శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నవకవిత్వం

‘గౌరీలంకేశ్ ’ నీ అక్షరాల లక్ష్యం అజేయం

ఇక్కడ ప్రశ్నిస్తే తూటాలవర్షం కురిపిస్తారు
ఇక్కడ ప్రశ్నిస్తే కత్తులతో నరుకుతారు
ఇక్కడ ప్రశ్నిస్తే ఉరితాళ్లు మెడకు
చుడతారు
ఇక్కడ ప్రశ్నిస్తే విషమిచ్చిచంపుతారు
ఇక్కడ ప్రశ్నిస్తే రాజదహ కేసులేస్తారు
ఇక్కడ ప్రశ్నే ఒక ఆత్మహత్య
ఇక్కడ ప్రశ్నే ఒక మరణం
ఇక్కడ ప్రశ్నే ఒక కటకటాల్లోకి పోవడం
ఇక్కడ ప్రశ్నిస్తే నిన్ను నువ్వు చంపుకోవడం
ఇక్కడ ప్రశ్నిస్తే నిన్ను నువ్వు మట్టితో పూడ్చుకోవడం
ఇక్కడ ప్రశ్నిస్తే నీ సమాధిపై నువ్వే మరమారాలు చల్లుకోవటం
ఇక్కడ ప్రశ్నించడమే ఒక నేరం
ఇక్కడ అక్షరాలకు సంకెళ్లు బిగిస్తారు
ఇక్కడ అక్షరాలకు గొంతులు నులుముతారు
ఇక్కడ అక్షరాలను సజీవంగా దహనం చేస్తారు
ఇక్కడ అక్షరాలను పూడ్చిపెడత్తారు
అమ్మ...
‘గౌరీలంకేశ్ ’నీ అక్షరాలు
తుకతుక ఉడుకుతున్న కొలిమి
‘సత్యం’ నిప్పులో రగులుతూనే ఉంటుంది
నీ లక్ష్యం వెలుగుతూనే వుంటుంది
నీ అక్షరాలకు మరణం లేదు
‘గౌరీలంకేశ్ ’ నీ అక్షరాల లక్ష్యాన్ని
మేం భుజాలపై కెత్తుకుని
నీ ఆశయంకోసం పోరుసలుపుతాం
‘గౌరీలంకేశ్ ’ అక్షరంలో సత్యంలా
నువ్వు వెలుగుతూనే వుంటావు
ఇప్పుడు నువ్వే విజయకేతనం
నీ అక్షరం అజేయం.
(ప్రముఖ సినియర్ జర్నలిస్టు ’ గౌరీలంకేశ్ ’ హత్యను ఖండిస్తూ నిరసనగా)

–తంగిరాల – సోని, సెల్ : 96 766 09 234

రన్నింగ్ వాయిస్



మనసా స్మరామి
సార్..టీచర్స్ డేను పురస్కరించుకుని సండే స్పెషల్ కవర్ స్టోరీ మార్గదర్శి మనసా స్మరామి చాలా బాగుంది. ప్రస్తుత గురువుల గురించి కాస్త లోతుగా ఇస్తే ఇంకా బాగుండేది.

....సాంబశివరావు, సంగారెడ్డి

పచ్చునిసంసారాల్లో నిప్పులు
సమాజంలో తాత్కాలిక ఆనందం కోసం మనిషి మానవత్వం మరిచి మనీ వెంట పరుగులు పెడుతున్నాడు. అదే విధంగా క్షణిక సుఖం కోసం పచ్చని సంసారంలో నిప్పులు పోసుకుంటు న్నారు. క్రైం స్టోరీ బాగుంది.అలాంటి వ్యక్తులకు కనువిప్పు కలిగేలా ఉంది

...కామాక్షి, కామారెడ్డి

నాగంచంద్రేశ్వరాలయం
ఆలయం శీర్షికన నాగంచంద్రేశ్వరాల యం గురంచి చక్కగా వివరించారు. అక్కడి వెళ్లలేకున్నా చదివే భాగ్యం లభించింది. ఎన్నో ప్రత్యేకతలున్న ఆలయ చరిత్ర చదివాక ఓ సారి దర్శించుకోవా లన్న కోరిక కలిగింది.

...పర్వీన్, కర్నూలు

కథ బాగుంది
తలపుల జలపాతం కథ చాలా బాగుంది. అదో ప్రేమ జగత్తులో విహరించేలా చేసింది. కథ అందించిన సూర్య యాజ మాన్యానికి, రచయిత్ర భ్రమరాంభ గారికి దన్యవాదాలు.

...దాసోజు రాము, హైదరాబాద్

అలనాటి అందాల తారలు
అలనాటి అందాల తారలు జమున, వర లక్ష్మిగారి గురించి చక్కగా వివరిం చారు. గతంలో వెండి తెరను ఏలిన సత్యభామ గురించి తెలియజేసినందుకు దన్యవాదాలు.. ....రాము, రాజమండ్రి

తిరుమల గురించి
తిరుమల గురించి చక్కని సమాచారం అందించారు. నిజంగా ఆలయంలో పిల్లి ఉండడం అనేది వింతే.కాదు కాదు ఏడుకొండలవాడి లీలే. ఇంకా తిరుమల గురించి ఇలాంటి విషయాలు ఉంటే తెలియజేయగలరు.

.....రామారావు, మెదక్

కలర్ పేజీలు
కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షి ఎకలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠ కుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వ హించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షి కలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.

‘కూని’రాగాలు

ఆలోచన ఓచోట లేకుంటే కలకలం..!
ఆవేశం నీఅదుపు తప్పితే కకావికలం..!!

కల ఫలించాలంటే కృషితోనే సాధ్యం..!
కథ రక్తికట్టాలంటే కధనమే ఆధారం..!!


మానవత్వం మనిషి తేజస్సు పెంచుతుంది..!
మృగత్వం జీవితాన్ని అధోగతి పాల్జేస్తుంది..!!

ప్రతి మజిలీలో నీ ముద్రకోసం పరితపించు..!
ప్రతి ఓటమిని ఓ గుణపాఠంగా భావించు..!!

విమర్శిస్తే నీ పై అంచనాలు పెరిగినట్టుకాదు..!
కలవరిస్తే నీ ప్రేమను నిరూపించినట్టుకాదు..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

ఫన్ చ్








నారు

సర్వ రోగ నివారిణి జీలకర్ర



నల్ల మిరియాలు తర్వాత ప్రపంచవ్యాప్తంగా రెండవ స్థానంలో ప్రసిద్ధిచెందిన మసాలా దినుసు జీలకర్ర. జీలకర్రను మనం రోజువారీగా వాడుతూనే ఉంటాం. జీలకర్ర రెండు రూపాల్లో లభిస్తుంది. నల్లజీలకర్ర, మామూలు తెల్ల జీలకర్ర. నల్లజీలకర్రను షాజీర అంటారు. రెంటికీ ఔషధ గుణాలున్నాయి. వీటిని అనేక గృహ చికిత్సలకు వాడుతూ ఉంటారు. ఇది మనము వంట ఇంట్లో వాడుకునే పోపు దినుసులలో ఒకటి. జీలకర్ర గింజలు క్యుమినమ్ సైమినమ్ అనే ఏకవార్షిక మొక్క నుండి లభిస్తాయి. ప్రాచీన కాలము నుండీ ఇది వాడుకలో ఉంది. మొదటిలో ఇది ఇరాన్ ప్రాంతములో విరివిగా ఉండేదని బైబిల్ లో ఉందని చెప్పుకుంటారు. గ్రీకులు, రోమన్లు వాడుకలో ఉందిని అంటారు. హిందూ వివాహంలో జీలకర్ర బెల్లము తలపై పెట్టుకోవడం ఒక ముఖ్యమైన ఘట్టము. అదే సరైన శుభఘడియ. ఇక జీలకర్రలో ఔషధ గుణాల గురించి చెప్పాల్సి వస్తే..ఇది సర్వరోగ నివారణి అని చెప్పొచ్చు. జీలకర్ర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్స్ గుణాన్ని కలిగి ఉండటం వల్ల శరీరంలో చేరిన మురికిని, ఫ్రీ రాడికల్స్‌ను తొలగించి, వ్యాధులను తట్టుకొనే విధంగా శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

అజీర్ణ నివారిణి జీలకర్ర

జీలకర్రలో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, సోడియం, పొటాషియం, విటమిన్ 'ఎ ', 'సి' లు ఎక్కువగా ఉన్నాయి. కడుపులో వికారంగా ఉండి వుల్లని తేనువులతో బాధపడేవారు కొంచం జీలకర్రను నమిలి రసం మింగితే ఉపశమం కలుగుతుంది. కడుపులో నులివురుగులను నివారిస్తుంది. దీనిని తరుచు నమిలి రసం మింగుతుంటే కడుపులో ఉన్న నులివురుగులను నివారించడమే కాదు, ఉదర సంబంధ వ్యాధులు కూడా తగ్గుతాయి. జీలకర్రను కషాయంగా కాచి తాగుతుంటే ఎలర్జీ వలన కలిగే బాధలు తగ్గుతాయి. నల్ల జీలకర్ర కషాయాన్ని సేవిస్తే షుగర్, బీ.పీ.ని అదుపులో ఉంచుతుంది. గుండె నొప్పులు రాకుండా కాపాడుతుంది. డయేరియాతో బాధపడేవారు ఒక టీ స్పూన్ జీలకర్ర నీటిలో తీసుకుని ఒక టీస్పూన్ కొత్తిమీర రసం, చిటికెడు ఉప్పు కలిపి



తీసుకుంటుంటే డయేరియా తగ్గుతుంది. భోజనం తర్వాత రోజుకు రెండుసార్లు ఇలా తీసుకోవాలి.నల్ల జీలకర్ర మూలశంకకు మంచి మందు. నిద్రలేమి సమస్యతో బాధపడేవారు నల్లజీలకర్రను వేయించి మగ్గిన అరటిపండుతో తీసుకుంటే నిద్రలేమి సమస్య పరిష్కారం అవుతుంది.గొంతు సంబంధిత సమస్యలతో బాధపడే వారికి కూడా జీలకర్ర చక్కటి ఔషధంలా పనిచేస్తుంది. నీళ్ళలో కొద్దిగా అల్లం వేసి బాగా కాయాలి. ఇందులో ఒక టీ స్పూన్ జీలకర్ర కలిపి తీసుకుంటే గొంతు నొప్పి, గొంతు మంట, జలుబు, జ్వరం తగ్గుతాయి. కనీసం వారానికి ఒకసారి జీలకర్ర రసాన్ని ఒక ఔన్స్ సేవిస్తే గుణం కనిపిస్తుంది. కఫ సమస్యలతో బాధపడేవారు జీలకర్ర కషాయం సేవిస్తే గుణం కనిపిస్తుంది. వాంతులతో బాధపడేవారు జీలకర్ర నమిలి రసాన్ని మింగితే వాంతులను నివారిస్తుంది. గర్భిణీలు తీసుకుంటే మార్నింగ్ సిక్‌నెస్ తగ్గుతుంది. పిండం ఎదుగుదలకు సులువుగా ప్రసవం కావడానికి సహకరిస్తుంది. పిల్లల ఆహారంలోనూ దీనిని చేర్చవచ్చు. చాలామంది కుటుంబాలలో జీలకర్రను సహజసిద్ధమైన జీర్ణకారిగా పరిగణిస్తారు. ఎలర్జిక్ రియాక్షన్లనుంచి కాపాడుతుంది. నీరు, నిమ్మరసం, ఉప్పు, జీలకర్ర పొడి కలుపుకుని తాగితే డయేరియా అరికట్టబడుతుంది. జీలకర్రలో పోషకాలు, ప్రొటీనులు, ఫ్యాట్, కార్బోహైడ్రేట్స్, ఐరన్, కాల్షియం, ఫాస్పరస్‌లు పుష్కలంగా ఉంటాయి. తరచూ నిద్రాభంగానికి గురయ్యేవారు, నిద్రలేమితో బాధపడేవారు జీలక ర్రను ఏదో ఒక రూపంలో తీసుకుంటే మంచి ఉపయోగం. నిద్రాభంగానికి గురయ్యే వారు, నిద్రలేమితో బాధపడేవారు జీలకర్రను ఏదో ఒక రూపంలో తీసుకుంటే మంచి ఉపయోగం ఉంటుంది.

అనీమియాకు మంచి మందు

రక్తంలో హీమోగ్లోబిన్ తయారు అవటానికి కావలసిన ముఖ్యమైన పోషకం అయినట్టి ఐరన్ మూలకాన్నిపుష్కలంగా కలిగి ఉంటుంది. శరీరంలో ఐరన్ తగ్గటం వల్ల అనీ మియా వస్తుంది, ఇది ఎక్కువగా పిల్లలలో, ఆడ వాళ్ళలో, యుక్తవయస్సు వాళ్ళలో ఎక్కు వగా వస్తుంది. ఆహారంలో జీలకర్రని కలువుకోవటం వలన ఐరన్‌ని పొందవచ్చు. అంతే కాకుండా జీలకర్ర కాలేయంలో పైత్యరసం తయారవటాన్ని ప్రోత్సహిస్తుంది, పైత్యరసం ఫాట్స్‌ను విచిన్నం చేయటంలో మరియు పోషకాలను గ్రహించటంలో సహాయపడు తుంది. దీని వల్ల జీర్ణక్రియ రేటు పెరుగుతుంది. జీలకర్ర కడువు నొప్పి, విరోచనాలు, ఒకారము, ఉదయవు అలసటను మరియు అజీర్ణము వంటి వాటిని తగ్గిస్తుంది. కొత్తి మీరలో జీలకర్ర పొడి , ఉప్పు వేసి కలిపి తాగితే జీర్ణ శక్తి పెంపొందిస్తుంది . కడువు లోని గ్యాస్ ని బయటకి నెట్టి వేస్తుంది, విరోచాలని తగ్గిస్తుంది నీటిని తీసుకొని దాంట్లో జీలకర్ర పొడిని మరియు కాస్త చిటికెడు మిరియాల పొడి .. యలుకుల పొడి వేసి బాగా సన్నని సెగ పైన పెట్టి కషాయం కాయలి. (కషాయం ఒక గ్లాస్ నీటికి అరా గ్లాస్ నీరు రావాలి).. ఈ కాషాయన్ని వడకట్టి . పరగడువున తాగితే రక్త పోటు తగ్గుతుంది**చర్మ వ్యాధులకు చక్కని ఔషధ జీలకర్ర**

జీలకర్ర విత్తనాలు విటమిన్‌ని కలిగి ఉండటం వల్ల చర్మాన్ని ఆరోగ్యంగానూ, ప్రకాశ వంతంగానూ చేస్తుంది. జీలకర్ర ఎక్కువ ఎస్సేన్షియల్ ఆయిల్స్‌ని కలిగి ఉండటం వల్ల శుద్ధకారిణిగా పనిచేస్తుంది మరియు యాంటీ-ఫంగల్ గుణాన్ని కాలిగి ఉండటం వల్ల చర్మాన్ని ఫంగల్ మరియు మైక్రోబియల్ అంటువ్యాధుల భారి నుండి కాపాడుతుంది. జీలకర్ర లేహ్యాన్ని మొహానికి పూసుకోవటం వల్ల మొటిమలు, గజ్జి, సోరయాసిస్ వంటి చర్మ వ్యాధులను త్వరగా తగ్గిస్తుంది .

నిమ్మ రసం లో కాస్త జీలకర్ర పొడి ని వేసి కలిపి చెమట పొక్కులు ఎక్కడ వున్న వాటి పైన రాస్తే వెంటనే తగ్గిపోతాయి .

నిమ్మ రసం లో కాస్త జీలకర్ర పొడి దాంట్లో చిటికెడు ఉప్పు మరియు నీరు కలిపి తాగితే శరీరానికి చలువ చేస్తుంది . మరియు కడువులోని గ్యాస్ ని బయటకి నెట్టివేస్తుంది . శరీరం లోని వుండ్లను తగీస్తుంది .

జుట్టు రాలటాన్ని నివారించే జీలకర్ర

జీలకర్రని వాడటం వల్ల వెంట్రుకల మందాన్ని పెంచి, బట్టతలని, జుట్టు రాలిపోవటాన్ని తగ్గిస్తుంది. సమాన మొత్తంలో ఆలివ్ ఆయిల్ మరియు జీలకర్ర ఆయిల్ బాగా కలిపి జుట్టికి రాయటం వలన వెంట్రుకల పెరుగుదలను ప్రోత్సహించి, జుట్టు రాలటాన్ని తగ్గిస్తుంది. జీలకర్ర ఆయిల్‌ను కావ్యుల్ లేదా ఔషదాల తయారీలో కూడా వాడతారు. కొబ్బరి నూనె లో కాస్త జీలకర్ర పొడి వేసి కాచి తలకి పట్టించి .. తరువాత తలస్నానం చేస్తే కళ్ళలో ఉండే వేడి తగ్గుతుంది .. మరియు తలలో చుండ్రు ని నివారిస్తుంది . జుట్టు బలంగా ఉంటుంది. తలలో ఏమి అయిన ఇన్ఫెక్షన్ మరియు దురదలు, వేడి ఉన్న ప్పుడూ ... బాగా కాచిన ఆవుపాలలో కాస్త మిరియాల పొడి మరియు జీలకర్ర పొడి 2 స్పూన్ లు వేసి బాగా కలిపి తలకి పట్టించి మర్దన చేయాలి తరువాత .. షాంపూస్ లేక కుంకుడు కాయలతో తల స్నానం చెయ్యాలి .

అస్తమాకు మంచి ఔషధం

కర్ర విత్తనాలు థైమోక్వినోన్‌ని కలిగి ఉండటం వల్ల అస్తమాని కలుగ చేసే అంటువ్యాధుల ఇన్ఫ్ల-మేషన్ లేదా మరియు కారకాలను తగ్గిస్తుంది. అంతే కాకుండా బ్రాంకో-డైలేటర్‌గా పనిచేస్తుంది. అన్ని వయస్సు గల ఆడవాళ్ళలో వచ్చే నెలసరిని క్రమంగా వచ్చేలా చేస్తుంది మరియు నెలసరిలో వచ్చే ఇబ్బందులను తగ్గిస్తుంది. ఇది అధికంగా యాంటీ ఆక్సిడెంట్ గుణాలని కలిగి ఉండటం వలన రుతుక్రమ సమయంలో ఇబ్బందులకు తట్టుకునేలా శరీరాన్ని ప్రోత్సహిస్తుంది. జీలకర్ర విటమిన్ ని ఎక్కువగా కలిగి ఉండటం వల్ల, యాంటీ-ఏజింగ్‌గా పనిచేసి చర్మం పైన ముడతలు రాకుండా చేస్తుంది. ఇది యాంటీ-ఆక్సిడెంట్ గుణాన్ని కలిగి ఉండటం వల్ల చర్మం పైన వచ్చే ముడతలను తేపించే ఫ్రీ రాడికల్స్‌కి వ్యతిరేకంగా పనిచేస్తుంది..

మన శ్లోకాల్లో సైన్స్

భారతీయుల జ్ఞానసంపద ఒక మహా సముద్రం అందులో మన ఋషులు, మునులు, ఆచార్యులు, గురువులు, పెద్దలు రచించిన శ్లోకాలు నీటి బిందువులు వంటివి. అందులో రెండంటే రెండు నీటి బిందువులు చాలు భారత దేశం విశ్వగురువు అని సగర్వంగా చెప్పడానికి. అందుకోసం హనుమాన్ చాలీసాలో ఒక శ్లోకం, గాయత్రి మంత్రంను ఓ సారి పరిశీలిద్దాం.

ముందుగా తులసీదాస విరచిత హనుమాన్ చాలీసాలో ఒక శ్లోకం గురించి తెలుసుకుందాం.. యుగ సహస్ర యోజన పర భాను! లీల్యోతాహి మధుర ఫల జానూ!! అనే శ్లోకం తాత్పర్యాన్ని విశ్లేషిస్తే.. యుగ అంటే 12,000 దివ్య సంవత్సరములు.. సహస్ర అంటే 1000...యోజన్ అంటే 8 మైళ్ళు..యుగ సహస్ర యోజన కు సమానమైంది పర్ భాను.. అంటే.. 12000ని 1000ని 8 మైళ్ళు ను హెచ్చి స్తే వచ్చేది 96000000 మైళ్ళు... ఇక ఒక మైలు 1.6 కిలోమీటర్లకు సమానం. ఈ లెక్కన 96000000 మైళ్ళు అంటే 153600000 కిలో మీటర్లన్నమాట.. ఇది భూమికి సూర్యునికి మధ్య దూరంగా కవి వర్ణన. ఈ విషయాన్ని నాసావాళ్లు స్వయంగా ఒప్పుకోవడం కూడా జరిగింది. కాకపోతే నాసా శాస్త్రజ్ఞులు భూమికి సూర్యునికి మధ్య దూరాన్ని ఇంత ఖచ్చితంగా చెప్పలేదు. హనుమంతుడు భువి నుండి సూర్యుణ్ణి చూసి దానిని ఒక తినే పండుగా భావించి సూర్య మండలానికి చేరుకున్నాడని మన ఇతిహాసాలు తెలిపిన విషయాలలో వాస్తవికతను గ్రహించిన విదేశీయులు ఆశ్చర్యచకితులవుతున్నారు.

ఇక రెండో శ్లోకం విషయానికి వద్దాం..అదే నండి గాయత్రి మంత్రం గురించి తెలుసుకుందాం.. మహిమ అనంగానే అదేదో మ్యాజిక్కు, మాయ అని కాకుండా మహిమను జ్ఞానమార్గంగా తీసుకుందాం. అప్పుడే జ్ఞానాభివృద్ధి కలుగుతుంది. అమెరికన్ శాస్త్రవేత్త డా.హోవార్డ్ స్టెయిన్జెరిల్.. గాయత్రీ మంత్ర బీజాక్షరముల ధ్వనులపై తనయొక్క లేబొరేటరీలో పరిశోధన చేయగా అతడు ఎంతో ఉద్వేగానికి లోనయ్యాడు ఆయన తెలిపిన వివరాల ప్రకారం గాయత్రీ మంత్రం ఉఛ్ఛారణ జరుగుతున్నప్పుడు 1,10,000 ధ్వని తరంగాలు ఒక్క సెకనులోనే విడుదలయ్యాయని, ఈ ప్రపంచంలో మరే శ్లోకానికి గాని, పదాలకు గాని ఇంతటి శక్తి లేదని తేల్చి చెప్పాడు. గాయత్రీ మంత్రోఛ్ఛారణ సమయంలో బీజాక్షర విస్ఫోటనం సంభవిస్తుంది. అది వినినా లేదా పఠించిన అయా వ్యక్తులకు మానసిక వికాసం పరిఢవిల్లుతుంది అని ఆ తర్వాత జరిపిన పరిశోధనల్లో కూడా అది స్పష్టమయింది. ఈ విషయాన్ని గ్రహించిన ఎన్నో ఇతర దేశాలు గత రెండు సంవత్సరముల నుండి సూర్యోదయ సమయమందు పఠనం లేదా శ్రవణం చేయడం వారి జీవితాలలో ఒక భాగంగా చేసుకున్నారు.అది మన భారతీయ సంస్కృతి సంప్రదాయాల్లోని గొప్పదనం. మన మంత్రాల్లో మహిమలు విదేశీయులు గ్రహించి ఆకర్శితులవుతుంటే మన మాత్రం..నాస్తికత్వం పేరుతో శాస్త్రీయతను ప్రశ్నిస్తున్నారు. సంస్కృతంలో ఉన్న శ్లోకాల అర్థం తెలుసుకోలేక చులకన చేస్తున్నాం. ఇకనైనా మన ధోరణి మార్చుకుందాం.,

రేపటి వాస్తవమే ఆదర్శం. అంతేకాని అది మరెక్కడో లేదు. -జవహర్‌లాల్ నెహ్రూ



ఇండియా దటీజ్ భారత్!

మన దేశానికి ఎన్నో పేర్లు..! బహుశా ప్రపంచంలో మరే దేశానికి ఇన్ని పేర్లు ఉండకపోవచ్చు! మధ్యప్రాచ్యంలోని దేశాలు భారత్ ను ఇప్పటికీ హిందూస్థానే అని పిలుస్తాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ వన్... మన దేశాన్ని ఇండియా...దట్ ఇజ్ భారత్ అని పేర్కొంది. ఇంతకీ మన దేశం అసలు పేరేంటి? ఆధునిక ప్రపంచ రాజ్యాంగాల్లోకెల్లా భారత రాజ్యాంగం ఎంతో విశిష్టమైంది. అనేక చారిత్రక పరిణామాల అనంతరం భారత రాజ్యాంగం ఆవిర్భవించింది. ఆర్టికల్ వన్ లోనే ఇండియా....దట్ ఈజ్ భారత్ అని పేర్కొంది.

ఇంతకీ ఒక్కటే దేశం అయినప్పుడూ ప్రపంచంలో ఎక్కడలేని విధంగా మనకు మాత్రం రెండు పేర్లు ఎందుకు? మన దేశం వందల ఏళ్ల బానిసత్వాన్ని అనుభవించింది. ఎందరో వీరులు, ప్రజలు భారత స్వాతంత్ర్యం కోసం సుదీర్ఘ పోరాటమే చేశారు. సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన మన దేశానికి ఏ పేరు ఉండాలనే అంశంపై 1949 సెప్టెంబర్ 18న రాజ్యాంగ సభలో చర్చ సందర్భంగా భారత్, హిందుస్తాన్, హింద్, భారత భూమి, భరతవర్ష్ , వంటి పేర్లు పరిశీలనకు వచ్చాయి. అయితే మన రాజ్యాంగ సభలోని పెద్దలు మాత్రం ...ఇండియా దటీజ్ భారత్ అంటూ రాజ్యాంగం తొలి అధికరణంలోనే మన దేశానికి నామకరణం చేయడం జరిగింది. మన దేశాన్ని పాలించిన ఆంగ్లేయులకు... మన భారతీయ పదాలను, పేర్లను పలకాలంటే..., ఒక పట్టాన కూడా.., వారికి నోళ్ళు తిరిగేవి కావు. దీంతో ఉన్న పేర్లను తమ ఇంగ్లీష్ యాసలో పలికేవారు..., అలాగే వ్రాయడం కూడా జరిగేది. మన దేశంలో చాలా నగరాలకు బ్రిటీష్ వారు... పాత పేర్లను మార్చి తమ యాసలో పలికేలా కొత్త పేర్లు పెట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలా రాష్ట్రాలు ఇప్పటికే మార్చివే శాయ్ కూడా..! బ్రిటీష్ వారు పెట్టిన పేర్లను వలసవాద బానిస చిహ్నాలుగా భావించాయి. అందుకే ఆయా నగరాలకు తిరిగి భారతీయ పేర్లను పెట్టడం జరిగింది. మన దేశానికి ఇండియా అనే పేరును పాశ్చాత్యులు పెట్టారు.



ప్రాచీన కాలం నుంచి వందల ఏళ్లుగా మన దేశాన్ని భారత్ ... పిలిచే వారు భారత్ అంటే జ్ఞానం అని అర్థం. కాని వలసవాద బానిస చిహ్నమైన ఇండియా పేరును మన రాజ్యాంగ నిర్మాతలు మాత్రం మార్చలేకపోయారు. ఇండియా దట్ ఈజ్ భారత్..., యూనియన్ ఆఫ్ స్టేట్స్ అని పేర్కొన్నారు. సాధారణ ఏ భాషాలోనైనా నామవాచకం మారదు...! పేరు ఒకేలా గానే ఉంటుంది. అయితే ఇండియా దట్ ఈజ్ భారత్ ఎలా అయ్యిందో...దాని నిర్వచనం మాత్రం మన రాజ్యాంగంలో లేక పోవడం గమనార్హం. అమెరికాలో నివసించే వారందరిని అమెరికన్లు అంటారు. అలాగే చైనాలో నివసించేవారిని చైనా జాతీయులు అంటారు. అలాగే హిందుస్తాన్‌లో నివసించేవారందరని హిందువులేనని అనాలి. మన దేశంలో మార్క్స,మెకాలే మానస పుత్రులకు ఇక్కడే తమదైన వితాండవాదం మొదలు పెడతారు. వారి దృష్టిలో హిందూ అనగానే అదో మతోన్మాదపదంగా దుష్ప్రచారం మొదలుపెడతారు. ఈ దేశం యొక్క ఆత్మ అయినా హిందూ ఐడెంటిటిని రూపు మాపేందుకు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నారు. కొంతమంది సాంస్కృతిక జాతీయ వాదులు... ఒకే దేశానికి అధికారికంగా రెండు పేర్లు ఉంటాయా...? అని ప్రశ్నిస్తే....తప్పేంటనే వారు కూడా ఉన్నారు. మరి అలాంటప్పుడు ఈ రెండు పేర్లే ఎందుకు ? హిందుస్తాన్, కర్మభూమి, పుణ్యభూమి, వేద భూమి మొదలైన పేర్లు కూడా ఉంటే తప్పేంటని ఎదురు ప్రశ్నిస్తే మాత్రం మార్స్,మెకాలే, సెక్యులర్ మేధావుల నుంచి సమాధానం ఉండదు. మనం ఎంతో గర్వంగా చెప్పుకునే వేదభూమి, ధర్మభూమి, కర్మభూమి అని చెప్పుకునే దేశానికి..ప్రపంచానికే జ్ఞాన మార్గం చూపిన మన మాతృదేశానికి ఆంగ్లేయులు పెట్టిన ఇండియానే అధికారికంగా ధృవీకరించిన మన పెద్దలు భారత్ అంటూ తోక తలిగిలించారన్నమాట.. మేరా భారత్ మహాన్!




రాశ్యాధిపతులు స్వభావం

కుజుడు :ధరణీగర్భ సంభూతం విద్యుత్కాంతి సమప్రభం

కుమారం శక్తి హస్తం తం మంగళం ప్రణమామ్యహం!!

ఇది ఇనుము తుప్పు పొరతో నిండిన గోళం. అందుకే ఎర్రగా వుంటాడని వైజ్ఞానికుల అభిప్రాయం. సౌర మండంలోకెల్లా ఎత్తైన అగ్ని పర్వతం ఇక్కడ వుంది. దాని పేరు ఒలింపస్ మాన్స్. ఇది ఎవరెస్టు శిఖరం కన్న మూడింతలు పెద్దది. ఎరువు రంగుకి ఇనుములోని శక్తికి అధిపతి అయిన కుజునికి గ్రహ రాజ్యంలో సైన్యాధ్యక్షపదవినిచ్చారు జ్యోతిష్కులు. మంగళవారం ఈ కుజ హోరాతోనే మొదలౌతుంది. కుజ అంటే భూమికి పుత్రుడు.

(భూమి నుంచి జన్మించిన వాడు) అనే అర్ధం వుంది. భూగోళానికి కుజునికి దగ్గర పోలికలున్నాయి. వినయంతో ఆశ్రయించిన వారి కోర్కెలు తీర్చే మందారమనే కల్పవృక్షం. భూమిని, సోదరులను ఇవ్వగల శక్తి ఇతనికి వుంది. వైద్యనాథ క్షేత్రంలో అర్చన కుజ దోషాలను హరిస్తుందని సంప్రదాయం చెబుతోంది. ఎర్రని కన్నులు, ధైర్యముతో కూడిన చిరునవ్వు ఈతని లక్షణాలు.



ధైర్యానికి, సైన్యానికి సంకేతం మేషం. గూఢాచారి వర్గానికి సంకేతం వృశ్చికం. అందుకే మేష వృశ్చికాలకు ఈతడధిపతి. మృగశిర, చిత్త, ధనిష్టా నక్షత్రాలకు అధిపతి. ఈతని దశాకాలం 7 సంవత్సరాలు. ఇతని జన్మ నక్షత్రం పూర్వాషాఢ. ఇతడు దక్షిణ దిక్కుకు అధిపతి. ఈ గ్రహానికివ్వ బడిన పదవి–సైన్యాధ్యక్షుడు, ఈతనిది పిత్తప్రకృతి. ఇతని లోకం తిర్యగ్లో కం, ఈ గ్రహానికి సంబంధించిన వేదం సామవేదం. ఈ గ్రహానికి చెందిన లోహం రాగి, చెప్పబడిన రత్నం పగడం (కొరల్) ఋతువు– గ్రీష్మ ఋతువు.

వృత్తులు. పోలీసు, ఆయుధసామాగ్రి, శస్త్ర చికిత్స, మార్షల్ ఆర్ట్స్, యోధులు, మొదలైనవి.

అనారోగ్యాలు:– విషంతో వచ్చే వ్యాధులు, రక్తం విషతుల్యం కావడం, గాయాలు, కుష్ఠ, దురదలు, మెడ, కంఠ వ్యాధులు, శక్తి హీనత, స్త్రీ మర్మాంగ వ్యాధులు, కాన్సరు, ఋతుసంబంధ వ్యాధులు, అల్సర్లు, ప్లేగు, హెర్నియా, అబార్షన్, మెదడులో రక్త నాళాలు చిట్లటం మొదలైనవి.

ఆరోగ్యంపై అనేక ప్రయోగాలు చేసి ఎన్నో నిజాలు తెలియపర్చారు, (26–08–1990 ఆదివారం ఆంధ్ర జ్యోతి) సోవియట్ శాస్త్రజ్ఞులు ఒక గదిలో ఎరువు మొదలు లేత నీలి రంగు వరకు గల వివిధ రంగులలో మానసిక, శారీరక స్థితులపై ప్రయోగాలు చేసి పైఫలితాలు చెప్పారు. ఎర్ర రక్త కణాల అధిక వృద్ధి బ్లడ్ కాన్సర్ కలిగిస్తుంది. మితమైన ఎరువు రంగు మనిషికి ఉత్సాహాన్నిచ్చి, శక్తినందచేస్తుంది. ఎనిమిక్‌గా వుండి రక్తం తక్కువై పాలిపోయిన పిల్లలకు ఎరువురంగు వెలుతురులో ఎరువురంగు గోడల మధ్య గదిలో అవసరమైనంత కాలం వుంచి గమనిస్తే వారి రక్తంలో ఎర్రకణాల అభివృద్ధి చెందటంతో పాటు బరువు కూడా పెరిగి ఉత్సాహం పుంజుకున్నట్లు ప్రయోగాలవల్ల తేలింది. జ్యోతిష్యంలో నిర్ధారించిన అనేక విషయాలు అనేకం నేటి పరిశోధనల్లో వెల్లడవుతున్నాయని గమనించ ప్రార్ధన.

(మిగతా వచ్చే వారం)

డా. వి.వి రవి – వి. భానుమతి
శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీ
సెల్ నం. 95732 51184

తెలుసుకుందాం!

దేవాలయంలో ధ్వజస్థంభం చరిత్ర



ఏ దేవాలయానికి వెళ్ళినా ముందుగా ధ్వజస్థంభానికి మొక్కి, ప్రదక్షిణచేసి ఆతర్వాతే లోపలికి వెళతాం. తాని ఈ ధ్వజస్థంభం ఏర్పడటానికి ఓ కథ ఉంది. భారత యుద్ధానంతరం పాండవులలో జ్యేష్టుడైన ధర్మరాజు సింహాసనాన్ని అధిష్టిస్తాడు. ధర్మబద్ధంగా రాజ్య పాలన చేస్తుంటాడు. ధర్మమూర్తిగా, గొప్పదాతగాపేరు పొందాలనే కోరికతో విరివిగా దానధర్మాలు చేయడం మొదలు పెడ్తాడు. ఇదంతా చూస్తున్న శ్రీకృష్ణుడు అతనికి తగిన రీతిగా గుణపాఠం చెప్పాలనుకుంటాడు. ధర్మరాజుకి అశ్వ వేంధయాగం చేసి, శత్రురాజులను జయించి, దేవతలనూ బ్రాహ్మణులను సంతుష్టి పరచి, రాజ్యాన్ని సుస్థిరం, సుభిక్షం చేయమనీ చెప్తాడు. ధర్మరాజు శ్రీకృష్ణుని మాట శిరసా వహించి అశ్వమేధానికి సన్నాహాలు చేయించి, యాగాశ్వానికి రక్షకులుగా నకుల సహదేవులను సైన్యంతో పంపుతాడు.ఆ యాగాశ్వం అన్నిరాజ్యాలూ తిరిగి చివరికి మణిపుర రాజ్యం చేరుతుంది.

ఆ రాజ్యానికి రాజు మయూర ధ్వజుడు. ఆయన మహా పరాక్రమ వంతుడు, గొప్ప దాతగా పేరుగాంచినవాడు. మయూరధ్వజుని కుమారుడు తామ్ర ధ్వజుడు, పాండవుల యాగాశ్వాన్నిబంధిస్తాడు. తామ్రధ్వజునితో యుద్ధం చేసిన నకులసహదేవులు, భీమార్జునులు ఓడిపోతారు. తమ్ము లందరూ ఓడిపోయిన విషయం



తెల్సుకున్న ధర్మరాజు స్వయంగా యుద్ధానికై బయలు దేరగా శ్రీకృష్ణుడు అతన్ని వారించి మయూరధ్వజుడ్ని యుద్ధంలో జయించడం సాధ్యంకా దనీ, మహా బలపరాక్రమవంతులైన భీమార్జునులే ఓడిపోయారనీ, అతడ్నికపటోపాయాంతో మాత్రమే జయించాలనీ చెప్తాడు. శ్రీకృష్ణుడు, ధర్మరాజుతోకలసి వృద్ధ బ్రాహ్మణుల రూపంలో మణిపురం చేర్తాడు. ఆ బ్రాహ్మణులను చూసిన మయూరధ్వజుడు వారికి దానం ఇవ్వదలచి ఏమి కావాలో కోరుకొమ్మని అడుగుతాడు.

దానికి శ్రీకృష్ణుడు,రాజా! మీ దర్శనార్ధమై మేమువస్తున్న దారిలో ఒక సింహం అడ్డు వచ్చి ఇతని కుమారుడ్ని పట్టుకుంది. బాలుని విడిచి పెట్టవలసినదిగా మేముప్రార్థించగా, సింహం మానవ భాషలో మీ కుమారుడు మీకు కావాలంటే మణివుర రాజైనా మయూరధ్వజుని " శరీరంలోని సగభాగం నాకు ఆహారంగా అతడి భార్యాపుత్రులే స్వయంగా కోసి ఇవ్వగా తెచ్చి ఇస్తే, ఇతడ్ని వదిలేస్తాననీ చెప్పిందనీ, కనుక ప్రభువులు మా యందు దయదలచి తమ శరీరంలోని సగ భాగాన్ని దాన మిచ్చి ఇతడి కుమారుని కాపాడమని కోరుతారు. వారి కోరిక విన్న మయూరధ్వ జుడు అంగీకరించిదానికి తగిన ఏర్పాట్లు చేయించి భార్యా సుతులు అతని శరీరాన్నిమధ్యకు కోసి వారికి ఇవ్వమని చెప్తా డు. వారు ఆయన శరీరాన్ని సగంగా కోయ టం చూచిన ధర్మరాజు అతని దాన గుణానికి నివ్వెరపోయాడు. ఇంతలో మయూరధ్వ జుని ఎడమకన్ను నుంచి నీరు కారటం చూసిన ధర్మరాజు తమరు కన్నీరు కారుస్తూ ఇచ్చిన దానం మాకు వద్దు గాక వద్దు అంటాడు. అందుకు మయూరధ్వజుడు, మహాత్మా తమరు పొరపడుతున్నారు. బాధపడి నా శరీరాన్ని మీకివ్వటం లేదు. నా కుడి భాగం పరోపకారానికి ఉపయోగపడింది, కానీ ఆ భాగ్యం తనకు కలగటంలేదు కదా అని ఎడమ కన్ను చాలా బాధపడుతూ కన్నీరు కారుస్తున్నది. అని వివరిస్తాడు. మయూరధ్వజుని దానశీలతకు మెచ్చిన శ్రీకృష్ణుడు తన నిజరూపాన్ని చూపి.. మయూరధ్వజా! నీ దానగుణం అమోఘం ! ఏదైనావరం కోరుకో! అనుగ్రహిస్తాను అంటాడు. పరమాత్మా! నా శరీరం నశించినా నా ఆత్మ పరోపకారార్థం ఉపయోగపడేలా నిత్యం మీ ముందు ఉండేలాగానుగ్రహించండి అని కోరుతాడు మయూరధ్వజుడు. అందుకు శ్రీకృష్ణుడు తథాస్తు అని పలికి, మయూరధ్వజా! నేటి నుంచీ ప్రతి దేవాలయం ముందు నీ గుర్తుగా నీ పేరున ధ్వజస్తంభాలు వెలుస్తాయి. వాటిని ఆశ్రయించిన నీ ఆత్మ, నిత్యం దైవ సాన్నిధ్యంలో ఉంటుంది. ముందు నిన్ను దర్శించి ప్రదక్షిణ నమస్కారాలు ఆచరించిన మీదటనే ప్రజలు తమ ఇష్టదైవాలను దర్శించుకుంటారు. ప్రతినిత్యం నీ శరీర మున దీపం ఎవరుంచుతారో వారి జన్మ సఫలం అవుతుంది. నీ నెత్తిన ఉంచిన దీపం రాతలందు బాటసారులకు దారి చూపే దీపం అవుతుంది అంటూ అనుగ్రహించాడు. ఆనాటి నుంచీ ఆలయాల ముందు ధ్వజస్తంభాలు తప్పనిసరిగా ప్రతిష్టించడం ఆచారమ యింది. భక్తులు ముందుగా ధ్వజస్థంభానికి మొక్కి ఆ తర్వాతే ములవిరాట్టు దర్శనం చేసుకోడం సాంప్రదా యంగా మారింది. అదీ ధ్వజస్తంభం చరిత్రి.అందుకే దేవాలయంలోకి వెళ్లిన భక్తులు ముందుగా దానికి నమస్కరించిన తర్వాతే దేవున్ని దర్శించుకోవడం ఆచారంగా మారింది.

మీకు తెలుసా?

తిరుమల గురించి కొన్ని నిజాలు


కలియుగ ప్రత్యక్షదైవం తిరుమలేశుడు. ఆయన దర్శనం కోసం నిత్యం లక్షలాది మంది భక్తులు తిరుమలకు వస్తుంటారు. అర క్షణం స్వామి దర్శనం కల్గినా జన్మధన్యమైనట్లు భావిస్తారు. అలాంటి తిరుమలకు సంబంధించిన విషయాలు కొందరికి తెలియవు. అందుకే తిరుమలకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలు మీకోసం... గుడి ఎంట్రన్స్‌లో మహద్వారానికి కుడివైవున వెంకటేశ్వర స్వామివారిని తలపై అనంతాళ్వారు కొట్టిన గుణపం ఉంటుంది.

చిన్నపిల్లాడి రూపంలో ఉన్న స్వామివారిని ఆ రాడ్‌తో కొట్టడంతో స్వామివారి గడ్డంపై గాయమై రక్తమొస్తుంది. అప్పట్నుంచే స్వామి వారి గడ్డానికి గంధం



పూయడమనే సాంప్రదాయం మొదలైంది. వెంకటేశ్వర స్వామి విగ్రహానికి జుట్టు (రియల్ హెయిర్) ఉంటుంది. అస్సలు చిక్కు పడదని అంటారు. తిరుమలలో టెంపుల్ నుండి 23 కిలోమీటర్ల దూరంలో ఒక గ్రామం ఉంటుంది. ఆ గ్రామస్థులకు తప్పఇతరులకు ప్రవేశం లేదు అక్కడికి. ఆ గ్రామస్థులు చాలా పద్ధతిగా ఉంటారు.స్త్రీలు బ్లౌజెస్ కూడా వేసుకోరు అంత పద్ధతిగా ఉంటారు. అక్కడి నుండే స్వామికి వాడే పూలు తెస్తారు. అక్కడే తోట ఉంది. గర్భ గుడిలో ఉండే ప్రతీది ఆ గ్రామం నుండే వస్తుంది. పాలు, నెయ్యి, పూలు, వెన్న తదితర అన్నీ ఈ గ్రామం నుంచే వస్తాయి.

స్వామివారు గర్భగుడి మధ్యలో ఉన్నట్టు కనిపిస్తారు కానీ నిజానికి ఆయన గర్భగుడి కుడివైవు కార్నర్‌లో ఉంటారు. బయటి నుండి గమనిస్తే ఈ విషయం మనకు తెలుస్తుంది. స్వామివారికి ప్రతీరోజూ క్రింద పంచె, పైన చీరతో అలంకరిస్తారు. దాదావు 50 వేల ఖరీదు చేసే సేవ ఒకటి ఉంటుంది. ఆ సేవలో పాల్గొన్న దంపతులకు చీరను స్త్రీకి, పంచె వురుషునికి ఇస్తారు. చాలా తక్కువ టిక్కెట్స్ అమ్ముతారు. గర్భగుడిలో నుండి తీసి వేసిన పూలు అవీ అన్నీ అసలు బయటికి తీసుకు రారు. స్వామి వెనకాల జలపాతం ఉంటుంది. అందులో వెనక్కి చూడకుండా విసిరి వేస్తారు. స్వామి వారికి వీవు మీద ఎన్ని సార్లు తుడిచినా తడి ఉంటుంది. అలాగే అక్కడ చెవి పెట్టి వింటే సముద్రవు ఘోష వినిపిస్తుందట. స్వామివారి గుండె మీద లక్ష్మీదేవి ఉంటుంది. ప్రతీ గురువారం నిజరూప దర్శనం టైమ్‌లో స్వామివారికి చందనంతో అలంకరిస్తారు. అది తీసివేసినప్పుడు లక్ష్మీదేవి అచ్చు అలానే వస్తుంది. దాన్ని అమ్ముతారు. చనిపోయినప్పుడు వెనక్కి చూచూడకుండా ఎలా కాలుస్తారో, అలాగే స్వామివారికి తీసేసిన వూలు మరియు అన్ని పదార్థాలూ అదే విధంగా పూజారి వారు వెనక్కి చూడకుండా స్వామి వెనక వేసేస్తారు. ఆ రోజంతా స్వామి వెనక చూడరు అని అంటారు. ఆ వూలు అన్నీ కూడా తిరుపతి నుండి ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న వేర్పేడు (కాలహస్తికి వెళ్ళేదారిలో) దగ్గర పైకి వస్తాయి. స్వామివారి ముందర వెలిగే దీపాలు కొండెక్కవు. అవి ఎన్నివేల సంవత్సరాల నుండి వెలుగుతున్నాయో కూడా ఎవ్వరికీ తెలీదు. 1800 లో గుడిని పన్నెండు సంవత్సరాల పాటు మూసివేసి ఉండింది అంట. ఎవరో ఒక రాజు పన్నెండు మందిని గుడి దగ్గర తప్పు చేసినందుకు గానూ హతమార్చి గోడకు వేలాడదీశాడంటా. ఆ టైమ్‌లోనే విమాన వెంకటేశ్వర స్వామి వెలిసింది అంటారు.



అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తున్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్




తెలుగు తెర పై మలయాళ భామ

ఈ మధ్య కాలంలో టాలీవుడ్ కి కొత్త భామల తాకిడి ఎక్కువ అయింది. తమిళం,మలయాళంలో నటిస్తున్న భామలు తెలుగులోను తమ సత్తా చూపేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మన దర్శక నిర్మాతలు టాలీవుడ్ ఆడియన్స్‌కి కొత్త కథానాయికలని పరిచయం చేయడంలో పోటీ పడుతున్నారా అనిపిస్తోంది. ప్రస్తుతం మరో భామ తెలుగు తెరకు పరిచయమైంది. . కొద్ది రోజులుగా వరుస ఫ్లావులతో ఇబ్బంది పడుతున్న అల్లరి నరేష్ ... వడక్కన్ సెల్ఫీ అనే మలయాళ సినిమాను ప్రజీత్ దర్శకత్వంలో తెలుగులో రీమేక్ చేశారు. ఈ సినిమాలో అల్లరి నరేష్ సరసన హీరోయిన్ గా నిఖిలా విమల్ అనే మలయాళ భామ నటించింది. అంతేకాదు తన అంద చందాలతో పాటు నటనతోను తెలుగు ప్రేక్షకుల మనస్సును దోచేసింది.





ప్రకృతి ప్రసాదించిన వరం
ఓజోన్ పొర



ఓజోన్ పొర గురించి

ఓజోన్ పొరను, ఫ్రెంచ్ భౌతికశాస్త్రవేత్తలు చార్లెస్ ఫాబ్రి మరియు హెన్రి బుసన్ 1913లో గుర్తించగా, భూమి ఉపరితలం నుండే స్ట్రాటోఆవరణ ఓజోన్ కొలవటానికి ఉపయోగిచే స్పెక్ట్రోఫోటో మీటర్ ను కనుగొన్నాడు బ్రిటిష్ శాస్త్రజ్ఞుడు డి.ఎం.బి. డాబ్సన్. దాని ద్వారా ఓజోన్ యొక్క పూర్తి వివరాలు అన్వేషించాడు. 1928 మరియు 1958 మధ్య డాబ్సన్ ప్రపంచవ్యాప్తంగా ఓజోన్ పర్యవేక్షణ స్టేషన్లను ఏర్పాటు చేశారు. . ఓజోన్ భారాన్ని కొలిచే కొలతకు డాబ్సన్ యూనిట్ అని పేరును పట్టడం ద్వారా అతనిని గౌరవించారు. ఇక వాతావరణవు గాలి పొరలో ఓజోన్ సహజంగా ఉంటుంది. సూర్యుని నుండి వచ్చే అతి నీల లోహిత కిరణాలను భూమి పైకి రాకుండా అడ్డుకొని జీవరాశిని రక్షిస్తుంది. వాహనాల కాలుష్యం నైట్రోజన్ ఆక్సైడ్‌ల హైడ్రో కార్బన్‌ల స్థాయిలు పెరగడం వల్ల వాతావరణవు పైపొర భూఉపరితలానికి దగ్గర అయింది. సూర్యరశ్మిలో ఈ రసాయనాలు ఓజోన్‌గా మారతాయి. దగ్గు, గొంతు నొప్పి, ఉబ్బసవ్యాధిని పెంచడం శ్వాస కోశ వ్యాధులు మొదలగు సమస్యలను ఈ ఓజోన్ కల్గిస్తుంది. పంటలను కూడ నాశనం చేస్తుంది. ప్రధానంగా సూర్యుని నుంచి వచ్చే కిరణాల్లో అతినీలలోహిత కిరణాలలో అల్ట్రావయొలెట్ బి రేడియేషన్, అల్ట్రా వయొలెట్ సి రేడియేషన్ అని రెండు ఉంటాయి. అల్ట్రా వయొలెట్ సి రేడియేషన్ చాలా ప్రమాదకరమైంది. సూర్య కిరణాలు భూమికి చేరుకునే ప్రయాణంలో సి రేడియేషన్‌ను ఓజోన్ పొర పూర్తిగా అడ్డుకుంటుంది. బి రేడియేషన్‌ని వీలెనంత తగ్గిస్తుంది.

ప్రకృతి పట్టిన గొడుగు ఓజోన్ పొర

ఓజోన్ పొర... ప్రాణకోటికి ప్రకృతి అందించిన వరం. సరిగ్గా 30 ఏళ్ల క్రితం ఓజోన్ పొర క్షీణిస్తోందని కనుగొన్నారు. ఓజోన్ పొర ప్రమాదవుటంచుల్లో ఉన్నట్లు నార్వే ప్రధాని గ్రోహర్లెన్ ఆధ్వర్యంలోని కమిషన్ 1987లో ఐరాసకు నివేదిక సమర్పించింది. పర్యావరణ శాస్త్రవేత్తలు. భవిష్యత్తులో జీవకోటికి తలెత్తే ముప్పును గమనించిన ఐక్యరాజ్యసమితి, ఓజోన్ పరిరక్షణ కోసం ప్రపంచ దేశాలను ఏకం చేసింది. ఆ వేడిని తట్టుకునే సామర్థ్యం భూమిపై నివసించే జీవరాసులకు లేదనే చెప్పాలి. మనుషులు సైతం తట్టుకోలేని పరిస్థితి తలెత్తుతుంది. ప్రకృతి గతితప్పుతుంది. మనిషి స్వార్థానికి ప్రకృతి ప్రమాదంలో పడుతూనే ఉంది. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కడంతో ప్రమాద స్థాయి పెచ్చురిల్లుతోంది. పల్లెల నుంచి చాలా మంది పట్టణాలకు వలసబాట పట్టడంతో కాలుష్యం పెరిగిపోతోంది. ఇబ్బడిముబ్బడిగా మోటారు వాహనాలు పెరగడం, పరిశ్రమల కాలుష్యం, అధిక శాతం మంది ఏసీలను వినియోగించడం ఓజోన్ పొరకు చేటు తెస్తోందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా, అవేవీ పట్టనట్టు వ్యవహరించడంతో వాతావరణ సమతుల్యత దెబ్బతింటోంది. రసాయన కాలుష్యాలతో ఓజోన్ పొరకు చిల్లులు పడుతున్నాయి. రసాయన కాలుష్యం పెచ్చురిల్లితే మానవ సమాజానికే ప్రమాదమని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.




దోమల నాశకానికి విని యోగించిన ఈ మందు ప్రభావంతో పర్యావరణానికి మేలు చేకూర్చే వందలాది క్రిమికీటకాలు, పక్షులు అంతరించాయి. జీవ వెవిధ్యం సమతుల్యం కోల్పోయింది. ఓజోన్ పొరకు పడ్డ చిల్లును పూడ్చడం ద్వారా ప్రతిదేశం ఓజోన్ పరిరక్షణకు, భూమాత పరిరక్షణకు తన వంతు ప్రయత్నాలను చిత్తశుద్ధితో పూర్తి చేయాలి. ఇదే అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినం మానవాళికి ఇస్తున్న సందేశం. అందుకే ఈ ఓజోన్ పొర పరిరక్షమ దినోత్సవం సందర్భంగా పర్యావరణం, ఓజో న్ పై ప్రభుత్వాలు అవగాహన పెంపొం దించేలా చర్యలు తీసుకోవాలి. స్థానికంగా సదస్సులు నిర్వహిం చాలి. ఫ్రియాన్, సీఎఫ్‌సీల వాడకాన్ని ఆరికట్టాలి.

ఓజోన్ పరిరక్షణ ప్రతిఒక్కరి భాద్యత
జనవరిలో విపరీతమైన ఎండలు... జూలై దాటినా పలకరించని వర్షాలు. అయితే అతి వృష్టి.. లేకుంటే అనావృాఎష్టి... ఇలా కొన్నేళ్లుగా వింత వాతావరణం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. దీనికి కారణం ఓజోన్.. అవును ఓజోన్ క్షీణతే.. ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో గుబులు రేవుతోంది. కొంచెం ఎండ ఎక్కువైతేనే బయటకెళ్లడానికి భయపడ్తాం. అలాంటిది భగభగ మండే సూర్యకిరణాలు నేరుగా పడితే పరిస్థితి ఏంటీ..? వరదలు, తుపాన్ లు విరుచుకుపడితే ఎలా..? ఇలా అసందర్భంగా విరుచుకుపడే ప్రకృతి ప్రకోపానికి కారణం ఓజోన్ లేయర్ దెబ్బతినడమే .

పొంచి ఉన్న ముప్పు..

కొంచెం ఎండ ఎక్కువైతే బయటకు వెళ్లడానికి భయపడతాం. ఇక భగభగమండే సూర్య కిరణాలు నేరుగా మనపై పడితే తట్టుకోలేం. కానీ, ఆ విధమైన ప్రమా దం సమీప భవిష్య త్తులో పొంచి ఉందనే ఆందోళన ప్రపం చాన్ని పట్టి పీడి స్తోంది. ఎందు కంటే సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాల ప్రభావం నేరుగా మనమీద పడకుండా మనల్ని రక్షించే ఓజోన్ పొర క్రమేపీ పలుచబడు తోంది. దీంతో జీవరాశికి పెను ప్రమాదం పొంచి ఉంది. ఓజోన్ పొరకు చిల్లులు పడడం వల్ల అతినీలలోహిత కిరణాలు భూమిని తాక డంతో నేత్ర వ్యాధులు, చర్మ కేన్సర్, చివరగా జన్యుపర మైన వ్యాధుల తీవ్రత పెరుగుతోంది. ప్రస్తుతం స్ట్రాటోస్పియర్ లో ఉష్ణోగ్రతలు పెరగడంతో నేత్ర వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నేత్ర వ్యాధులు ప్రబలడం తొలి దశలోనే ఉన్నాం. శీతల దేశాలైన న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో ఇప్పుడు ఈ ప్రభావం కనిపిస్తోంది. దీని కారణంగా ఒక సర్వే ప్రకారం భూమిమీద 20 నుంచి 30 లక్షల మంది వరకూ చర్మ కేన్సర్ బారినపడినట్టు తెలిసింది. మరోవైపు... మానవాళి అవసరాలకు వాడే అనేక వస్తువుల నుంచి వెలువడే కాలుష్యం, వాటి ఉత్పత్తికి వాడే రసాయనాలతో ఓజోన్ పొరకు ముప్పు ఏర్పడుతోందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. భారతదే శం 1993 నుంచి జాగ్రత్తలు తీసుకునే పనిలో పడింది. 2008లోనే క్లోరోఫ్లోరో కార్బన్‌ల వినియోగాన్ని నిలిపివేసింది. మాంట్రియల్ ఒప్పందం మేరకు గడువు కంటే ముందుగానే అనేక నియంత్రణలు పాటిం చింది మన దేశమే. సీటీసీ ఉత్పత్తులు విని యోగాన్ని 85 శాతం మేరకు కుదించడా నికి సంబంధించే లక్ష్యం నెరవేర్చిన దేశం కూడా మనదే. భారతదేశంలో సీఎఫ్‌సీకి ప్రత్యామ్నాయంగా అనేక పరిశోధనలను హైదరా బాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(ఐఐసీటీ) చేపడుతోంది. మిగతా వర్సిటీలు, పరిశో ధనా సంస్థలు సీఎఫ్‌సీకి ప్రత్నామ్నాంగా పరిశోధ నలు చేస్తున్నాయి. 2020 నాటికి దేశంలో హెలో హైడ్రోకా ర్బన్ల వాడకాన్ని నిషేధించాలని భారత ప్రభుత్వం 2011 మాంట్రియల్ ప్రొటోకాల్, 2013లో క్యోటో ప్రొటోకాల్‌పై భారత్ సంతకం చేసింది. హెలో హైడ్రోకార్బన్ల వాడకం నిషేధించ నున్న తరుణంలో దానికి ప్రత్యామ్నాయం కోసం పరిశోధనా సంస్థలు అనేక ప్రాజెక్టులు చేపడుతున్నాయి. ఆంధ్రవిశ్వవిద్యాలయం కెమిస్ట్రీ విభాగానికి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును అప్పగించింది. కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ పరిధిలో ఈ విభాగం పనిచేస్తోంది. ఫ్రిజ్‌లు, ఏసీలలో శీతలీకరణ కోసం ఉపయోగించే కండెన్సర్‌లో హెలో హైడ్రోకార్బన్లు వినియోగి స్తారు. ఇంకా అనేక వస్తువులల్లో దీనిని విని యోగిస్తున్నారు. అయితే హెలో హైడ్రోకార్బన్ల వినియోగం వల్ల ఓజోన్ పొరపై తీవ్ర ప్రభావం చూపుతుం దని పరిశోధనలో వెల్లడైంది. హెలో హైడ్రోకార్బన్ అణు వులకు ప్రత్యామ్నాయంగా అణువులు కనుగొనేం దుకు పరిశోధనలు సాగిస్తున్నారు. శీతలీక రణకు ఉపయోగం తోపాటు భారీగా అగ్ని ప్రమాదాలు జరిగితే క్షణాల్లో మంటలు అదుపులోకి తీసుకురావడానికి కూడా దోహద పడేలా అణువులను కనుగొనే ప్రయత్నం జరుగుతోంది.



ఓజోన్ పరిరక్షణ ప్రతిఒక్కరి భాద్యత

జనవరిలో విపరీతమైన ఎండలు... జూలై దాటినా పలకరించని వర్షాలు. అయితే అతి వృష్టి.. లేకుంటే అనావృాఎష్టి... ఇలా కొన్నేళ్లుగా వింత వాతావరణం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోంది. దీనికి కారణం ఓజోన్.. అవును ఓజోన్ క్షీణతే.. ప్రపంచవ్యాప్తంగా ప్రజల్లో గుబులు రేవుతోంది. కొంచెం ఎండ ఎక్కువైతేనే బయటకెళ్లడానికి భయపడ్తాం. అలాంటిది భగభగ మండే సూర్యకిరణాలు నేరుగా పడితే పరిస్థితి ఏంటీ..? వరదలు, తుపాన్ లు విరుచుకుపడితే ఎలా..? ఇలా అసందర్భంగా విరుచుకుపడే ప్రకృాఎతి ప్రకోపానికి కారణం ఓజోన్ లేయర్ దెబ్బతినడమే . ఓజోన్ అనేది ఆక్సిజన్ కు మరో రూపం. ప్రత్యేక పరిస్థితుల్లో ఆక్సిజన్ కు మరో పరమాణువు కలవడంతో ఓజోన్ తయారవు తుంది. భూమిపైన నాలుగు వాతావరణ పొరలుంటాయి. అందులో ఓజోన్ పొర స్ట్రాటో ఆవరణలో మాత్రమే ఉంటుంది. ఇది 10 నుంచి 30 మైళ్ల మందంతో, భూమి చుట్టూ ఆవరించి ఉంది. సూర్యకాంతి నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు భూమిపై పడకుండా ఈ ఓజోన్ పొర అడ్డుకుంటుంది. ఒక రకంగా చెప్పాలంటే సూర్యకాంతికి వడపోతగా పనిచేసే సాధనం ఓజౌన్. ఈ ఓజౌన్ పొరకు చిల్లుపడటం వల్ల.. ఆ ప్రాంతం నుంచి అతినీల లోహిత కిరణాలు భూమిపై నేరుగా ప్రసరిస్తున్నాయి. ఈ కారణం వల్ల కంటి శుక్లాలు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం, చర్మ క్యాన్సర్ లాంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయి. మొక్కల ఎదుగుదల కూడా మందగిస్తోంది. ఓజోన్ క్షీణతకు ముఖ్య కారణం కాలుష్యం. ఈ కాలుష్యం పర్యావరణ వినాశ నానికి దారి తీస్తోంది. పచ్చ దనాన్ని కనుమరుగు చేస్తోంది. అందుకే కాలుష్యాన్ని అరికట్టాలన్న ఆలోచనకు ఆచరణ రూపం దాల్చాలి. కాలుష్యం నుంచి ఓజోన్ పొరను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా మారాలి. లేదంటే ఈ భూమిపై జీవకోటి మనుగడ అసాధ్యవుతుంది.

అందివచ్చిన విలాసాలను విచ్చలవిడిగా వాడుతున్నాం. ముఖ్యంగా పట్టణాల్లో ఇటువంటి ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఏసీలు, కాస్మోటిక్స్, స్ప్రేల నుంచి ప్లాస్టిక్ వరకు ప్రతి వస్తువును పరిమితికి మించి వినియోగిస్తున్నాం. ఇదే ఓజోన్ పొరకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి తీసుకు వస్తోంది. సీఎఫ్‌సీ తగ్గాలంటే తొలుత ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి. అవసరం మేరకు స్ప్రేలు వాడాలి. ఏసీల వాడకం తగ్గించాలి. పాలిథిన్ వినియోగం తగ్గించాలి. బజారుకు వెళ్లే వారంతా గుడ్డ సంచులు తీసుకుని వెళ్లాలి. మానవ జీవన విధానం మార్చుకోవాలి. ఓజోన్ పొరకుహాని కలిగించే వస్తువుల వాడకంపై ప్రజల్లో చైతన్యం రావాలి. భారతదేశంలో ఓజోన్ ప్రభావం పడిందనే నివేదికలు లేవుగానీ భవిష్యత్తును పరిగణనలో తీసుకుని జాగ్రత్త పడాలి.

మన జీవన విధానం మారాలి




అందివచ్చిన విలాసాలను విచ్చలవిడిగా వాడుతున్నాం. ముఖ్యంగా పట్టణాల్లో ఇటువంటి ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. ఏసీలు, కాస్మోటిక్స్, స్ప్రేల నుంచి ప్లాస్టిక్ వరకు ప్రతి వస్తువును పరిమితికి మించి వినియోగిస్తున్నాం. ఇదే ఓజోన్ పొరకు ప్రమాదం వాటిల్లే పరిస్థితి తీసుకు వస్తోంది. సీఎఫ్‌సీ తగ్గాలంటే తొలుత ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి. అవసరం మేరకు స్ప్రేలు వాడాలి. ఏసీల వాడకం తగ్గించాలి. పాలిథిన్ వినియోగం తగ్గించాలి. బజారుకు వెళ్లే వారంతా గుడ్డ సంచులు తీసుకుని వెళ్లాలి. మానవ జీవన విధానం మార్చుకోవాలి. ఓజోన్ పొరకుహాని కలిగించే వస్తువుల వాడకంపై ప్రజల్లో చైతన్యం రావాలి. భారతదేశంలో ఓజోన్ ప్రభావం పడిందనే నివేదికలు లేవుగానీ భవిష్యత్తును పరిగణనలో తీసుకుని జాగ్రత్త పడాలి.



ఓజోన్ పొరను కాపాడుకుందాం..

అందమైన జలపాతాలు.. అరుదెన జీవజాతులు.. ప్రకృతిలోని ప్రతి అణువూ మనసును పులకింపజేసేవే. అయితే అవన్నీ కాలగర్భంలో కలసి పోయే ప్రమాదం ముం చుకొ స్తోంది.భావి తరాలకు సంపద సృష్టించేందుకు క్షణం తీరిక లేకుండా శ్రమించే మనిషి.. అదే భావితరాలకు ఆరోగ్యవంతమైన ప్రకృతిని ఇవ్వాలనే ఆలోచనను విస్మరి స్తున్నాడు. సాంకేతిక ముసుగులో పర్యావ రణాన్ని నాశనం చేస్తున్నాడు. ప్రమాదకరమైన సూర్యకి రణాల నుంచి కంటిపాపలా సంరక్షి స్తున్న ఓజోన్ పొరను చేజేతులారా నాశనం చేస్తున్నాడు. మరోవైపు రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పడిన ఐక్యరాజ్యసమితి పర్యావరణానికి ప్రాముఖ్యతని చ్చింది. అప్పట్లో లక్షలాది మందిని బలిగొన్న మలేరియా మహమ్మారిని అదుపు చేసేందుకు డీడీటీ విచ్చలవిడిగా వాడారు. దోమల నాశకానికి విని యోగించిన ఈ మందు ప్రభావంతో పర్యావరణానికి మేలు చేకూర్చే వందలాది క్రిమికీటకాలు, పక్షులు అంతరించాయి. జీవ వెవిధ్యం సమతుల్యం కోల్పోయింది. ఓజోన్ పొరకు పడ్డ చిల్లును పూడ్చడం ద్వారా ప్రతిదేశం ఓజోన్ పరిరక్షణకు, భూమాత పరిరక్షణకు తన వంతు ప్రయత్నాలను చిత్తశుద్ధితో పూర్తి చేయాలి. ఇదే అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినం మానవాళికి ఇస్తున్న సందేశం. అందుకే ఈ ఓజోన్ పొర పరిరక్షమ దినోత్సవం సందర్భంగా పర్యావరణం, ఓజో న్ పై ప్రభుత్వాలు అవగాహన పెంపొం దించేలా చర్యలు తీసుకోవాలి. స్థానికంగా సదస్సులు నిర్వహిం చాలి. ఫ్రియాన్, సీఎఫ్‌సీల వాడకాన్ని ఆరికట్టాలి. ప్రత్యామ్నా యంగా వచ్చిన వస్తువులను ఉపయోగించాలి. ఓజోన్‌కు నష్టం కలిగించే పరిశ్రమలను క్ర మంగా నిషేధించాలి. పచ్చదనాన్ని పెంపొం దించాలి. .



అందాల తారలు



బాపుబొమ్మ సంగీత

బాపు గీసిన బొమ్మ అయినా, ఆయన చూపించిన హీరోయిన్ అయినా మరచిపోవడం కష్టం. అంత అందంగా చూపిస్తారు. అలాంటి అందాల బాపు బొమ్మ, ఒకనాటి హీరోయిన్., ప్రస్తుత క్యారెక్టర్ ఆర్టిస్ట్ సంగీత. బాపు చిత్రాల్లో ఆణిముత్యం అయిన ముత్యాలముగ్గు చిత్రంలో హీరోయిన్ గా నటించింది సంగీత. ప్రస్తుతం ఈమె టిఆర్ ఎస్ లో చేరేందుకు సిద్ధమవుతోందంటూ వార్తలు వస్తున్నాయి. ఈమె అన్ని భాషల్లో దాదావు 600 చిత్రాలలో నటించింది. తెలుగులో దాదావు 200 చిత్రాలకు పైగానే నటించింది. ఈ బాపూ బొమ్మ సంగీత తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా వాసి.

తమిళ, మలయాళ సినిమాలు, సీరియల్స్‌లో ఎక్కువ నటించడం వలన చెన్నైలో స్థిరపడ్డారు. అందువల్ల, తెలుగు చిత్ర పరిశ్రమకు దూరమయ్యారని చెప్పాలి. నటిగా మంచి గుర్తింపునిచ్చిన మాతృభాషకు ఎందుకు దూరమవ్వాలనే ఆలోచన రావడంతో హైదరాబాద్ వచ్చేశారు సంగీత. జోవియల్‌గా ఉండే అమ్మ పాత్రలతో పాటు నా వయసుకు తగ్గ అన్ని తరహా పాత్రల్లో నటించాలన్నది ఆమె కోరిక. ముత్యాల ముగ్గు సంగీతగా తెలుగు ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేశారు. తెలుగులో రీ-ఎంట్రీతో పాటు రాజకీయాల్లోనూ ప్రవేశించాలనుకుంటున్నారు. బాపు, విశ్వేశ్వర్‌రావుల అశీర్వాదంతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సంగీత. తెలుగులో హీరోయిన్‌గా వంద సినిమాలకు పైగా నటించారు. ఆమె తొలి తెలుగు సినిమా తీర్పు. కానీ, ముత్యాల ముగ్గు ముందు విడుదలైంది. హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సౌత్‌లో 600లకు పైగా సినిమాల్లో నటించారు. భవిష్యత్తులో నిర్మాతగా మారే అవకాశాలున్నాయని సమాచారం. గతంలో రాజకీయాల్లోకి రమ్మని చాలామంది ఆహ్వానించినా సున్నితంగా తిరస్కరించిన సంగీత ప్రస్తుతం టీఆర్ఎస్ పార్టీలో చేరాలనుకుంటున్నారు.

సంగీత 1975లో తీర్పు, ముత్యాల ముగ్గు సినిమాల ద్వారా వెండితెరకు పరిచయమైంది. ఈమె అసలు పేరు లత కాగా నిర్మాత యు.విశ్వేశ్వర రావు ఈమె పేరును 'సంగీత'గా మార్చాడు. ఈమె తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, ఒరియా భాషలల సినిమాల్లో నటించారు. తాయారమ్మ బంగారయ్య, చిలకమ్మ చెప్పింది, శ్రీరామ పట్టాభిషేకం చిత్రాలు ఆమెకు మంచి విజయాన్ని సాధించాయి. 2008లో సినిమా నిర్మాణరంగంలో ప్రవేశించి భాగస్వామిగా తన మేనల్లుడు పి.సునీల్‌తో పసువులేటి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ వయసులో మొదలైన చిత్రాలను నిర్మించారామె. మరి తెలుగులో రీఎంట్రీ ఎలా ఉంటుందో..రాజకీయాల్లో రాణిస్తుందో లేదో వేచి చూడాలి మన బాపు బొమ్మ సంగీత.



రతి అగ్నిహోత్రి

ప్రముఖ నటి రతి అగ్నిహోత్రి. 1960, డిసెంబర్ 16న బొంబాయిలో ఒక పంజాబీ కుటుంబములో జన్మించింది. ఈమె హిందీ-ఉర్దూతో పాటు తమిళ, తెలుగు మరియు కన్నడ భాషా చిత్రాలలో కూడా నటించింది. రతి సాంప్రదాయ కుటుంబము నుండి వచ్చినా, 10వ యేటనే మోడలింగ్ చేయటానికి కుటుంబఅనుమతి లభించింది. యుక్తవయసులో ఉండగా తండ్రి ఉద్యోగరీత్యా కుటుంబము మొత్తం మద్రాసుకు బదిలీ అయ్యింది. మద్రాసులో గుడ్ షెప్పర్డ్ కాన్వెంట్ పాఠశాలలో చదువుతుండగా రతి పాఠశాల నాటక ప్రదర్శనలో పాలుపంచుకుంది.

తమిళ సినిమా రంగములో ప్రముఖ దర్శకుడు, తన కొత్త సినిమాకు హీరోయిన్ కోసం వెతుకుతున్న భారతీరాజా ఆ నాటక ప్రదర్శన చూశారు. రతి తండ్రిని కలిసి సినిమా షూటింగు ఒక నెలలో ముగుస్తుందని హామీ ఇచ్చి, తను ప్రారంభించబోయే సినిమాలో రతిని హీరోయిన్ గా తీసుకున్నాడు. తండ్రి, తన కూతురు యొక్క సినీరంగ ప్రవేశానికి సంకోచిస్తూనే ఒప్పుకున్నా, పదహారేళ్ళ వయసులో తన మొదటి సినిమా వుదియ వర్పుకళ్లో నటించడానికి ఎంతో ఉత్సాహంగా అంగీకరించింది. ఈ సినిమా 1979లో విడుదలైంది. ఆ సినిమాలో రతి సరసన కథానాయకునిగా నటించిన భాగ్యరాజాకు కూడా అదే మొదటి చిత్రం. భాగ్యరాజా ఈమెకు తమిళము నేర్పించి డైలాగులు చెప్పటంలో శిక్షణ ఇచ్చాడు. ఈ సినిమా బ్రహ్మాండమైన విజయం సాధించడముతో రతి రాత్రికి రాత్రి తమిళ సినిమాలో సంచలనం సృష్టించింది. ఆ వెనువెంటనే భారతీరాజా ఈమెతో రెండవ చిత్రము నీరమ్ మారద పూక్కళ తీశారు. జన్మతః పంజాబీ అయినప్పటికీ దక్షిణాది ప్రేక్షకులు ఈమెను తమలో ఒకర్తెగానే ఆదరించారు. ఈ అభిమానానికి స్పందిస్తూ రతి హృదయాంతరాల్లో తాను తమిళ వనితనని మద్రాసును తన సొంతవూరుగా చెప్పుకున్నది. దక్షిణాదిన ఈమె తెలుగు, కన్నడ భాషా చిత్రాలలో కూడా నటించింది. సినీరంగప్రవేశం చేసిన మూడేళ్ళలోనే 32 సినిమాలలో నటించి రికార్డు సృష్టించింది.

తనకి తాను యజమాని కాలేని మనిషి ఎన్నటికీ స్వతంత్రుడు కాలేడు - ఎపిక్టిలస్

కథ

తొలి ప్రేమ చిరుజల్లులు

సంక్రాంతి పండుగ రోజుల్లో తెల్లవారు జామున చలిదుప్పటి కప్పుకొని ఇంటిముందు రంగవల్లికలు తీర్చిదిద్దుతుంటే ఏదో చూపు చురుగ్గా గుచ్చుకున్నట్లు అనిపించింది. తలెత్తి చూస్తే ఆరాధన అంతా నింపుకొని..ఆర్తినీ కాస్త వంపుకొని .. ఆ కళ్ళు మొదటి సారిగా దర్శనం ఇచ్చాయి. నేను తలెత్తి చూడగానే కాస్త కంగారు పడి..అంతలోనే తేరుకుని నవ్వునూ కళ్ళతోనే చిందించి జాగింగ్ కు వెళ్ళిపోయాయి. ఆరోజంతా ఆ కళ్ళు నా మనసుకు వేసిన బాణం గుర్తొస్తూనే ఉంది. తరువాత తమ్ముడికి అనుమానం కలుగకుండా ఆ కళ్ల తాలూకు చిరునామా కనుక్కొనేసరికి నా తలప్రాణం తోకకి వచ్చింది. ఇంతకు తెలిసొచ్చిన విషయం ఏమిటంటే ..

రెండు పూలగుత్తులు అప్పుడే తాజాగా విచ్చుకున్నట్లుగా
నన్ను చూడగానే విశాలమయ్యే..
ఆ కళ్లు చాలా అందంగా ఉంటాయి
ఆ కళ్లకు లిపిలేని ప్రేమ భాష తెలుసు
ఆ కళ్ళు అంటే నాకు చాలా ఇష్టం

ఆ కళ్ళు ఎదురింటిలో కొత్తగా అద్దెకు దిగిన ఇంజనీరు గారివట. ఈ మధ్యలోనే ఈ ఊరికి బదిలీ అయిందని ..పేరు రామకృష్ణ సూరజ్ అని తెలిసింది. ఆమాత్రం క్లూ దొరికితే చాలదూ.. కన్నె మనసు ఎన్నెన్ని విషయాలు తెలుసుకుంటుందో. తల్లిదండ్రులు అమెరికాలో పెద్దన్నయ్య సమీర్, వదిన వీణ దగ్గర ఉన్నారనీ...సూరజ్‌కి ఇండియా లోనే ఒక చక్కని అమ్మాయిని చూసి వివాహం చేసుకొని సెటిల్ అవ్వాలని ఆకాంక్షిస్తూ ఉన్నాడని

తనకు తన తాతయ్య రామకృష్ణ అంటే ప్రాణం అనీ అందుకే తనపేరు ముందు తాతయ్య పేరు తగిలించుకొని రామకృష్ణ సూరజ్ అని పిలిపించుకుంటాడని కూపీ లాగకుంటా ఉంటానా... ఇక ఇంట్లో ఏ చిన్న పొరపాటు జరిగినా రామ రామ కృష్ణ కృష్ణా అని దండాలు పెట్టడాలు. సూరజ్ పేరుతో నా పేరుని ముడివేసి చూసుకుని కావ్యాంజలి సూరజ్‌అని పదేపదే పలికి మురిసిపోవడం...కాలేజీకి వెళ్ళేటప్పుడు ఆ చూపుల పలకరింపులో ఒకసారి అయినా తడిసివెళ్ళడం దినచర్య గా మారింది. అయినా సూరజ్ ఎక్కువగా మాట్లాడటం నేను చూడలేదు. పలకరించినా...సన్నగా నవ్వినా.. అందంగా పొగిడినా ఆ కళ్ళతోనే ..పున్నమి వెన్నెల లాంటి ఆ చూపుల తోనే. రెండు చందమామలను దాచుకున్నట్లు ఆ కళ్ళు ఎప్పుడూ చల్లదనాన్ని పంచుతూ ఉంటాయి. రెండు రోజులు తను బంధువుల ఊరికి వెళ్లినా ..నేను స్నేహితుల పెళ్ళికి వెళ్ళి వచ్చినా నన్ను మిస్ అయ్యినట్లు ఆ చూపులు ఆత్రంగా పలకరిస్తాయి.

ఏదో సున్నితమైన ప్రేమ సందేశాన్ని పంపిస్తాయి. మళ్లీ కొంత సేపటికి సద్దుకొని అల్లరిగా నవ్వుతాయి. నా ఇంజనీయరింగ్ చివరి సెమిస్టర్ ఎగ్జామ్స్ కూడా బాగా రాసేసాను. రిజల్టు కోసం వెయిటింగ్. ఇంతలో అమ్మ మంచి సంబంధం వచ్చింది ఇదిగో అబ్బాయి ఫోటో అంటూ నసగడం మొదలు పెట్టింది.

నాకు సూరజ్ చూపులు రేపిన అలజడి ఎంతో ఇష్టంగా..అది క్రమంగా ప్రేమగా మారినట్టు అనిపించింది త్వరలోనే ఒక నిద్రపట్టని రాత్రిలో ఖాయం అయ్యింది. మరి అతని మనసును ఎలా కనుక్కోవడం .. ఊరికే అలా కొరుక్కుని తినేలా చూద్దాం చాలు అనుకుంటున్నాడా.. లేక నాలాగే జీవితం పంచుకోవాలి అనుకుంటున్నాడా అని రకరకాలైన ఆలోచనలతో నిదురకు దూరం అవుతున్నాను. అటువైపు నుంచి మాత్రం సన్నని నవ్వు మాత్రమే జవాబుగా దొరుకుతోంది.

★★★

స్కూటీలో..సూపర్ బజారు కెళ్ళి ఇంటికి కావాల్సిన సరుకులు తెస్తున్నాను ...ఇంతలో చిన్న చినుకులుగా పడి క్షణాల్లో బలమైన వానగా పుంజుకుంది. స్కూటీ...రోడ్డు వారగా చెట్టు కింద పెట్టి సరుకులు చేతిలో పట్టుకొని అక్కడికి దగ్గరలో ఉన్న ఇంటి వరండాలోకి గబగబా పరిగెత్తాను. వానచప్పుడికి ఆ ఇంట్లో నుంచి ఒక పెద్దావిడ బయటకు వచ్చి నన్ను చూసి..అయ్యో ..వాన పెద్దది అవుతోంది. రామ్మా లోపలికి ..తగ్గినాక వెళ్ళచ్చు అని కాస్త ఆప్యాయంగా పిలిచింది. నేను కాస్త సందిగ్ధంగా ఉన్నా చేతిలోని సరుకులు తడిసిపోతాయే మోనన్న భయంతో లోనికి వెళ్ళాను.

ఆమె ఇచ్చిన టవల్ తో తలతుడుచుకుని సోఫాలో కూర్చున్నాను. ఆమె నేను



వద్దు అన్నా వినకుండా టీ తేవడానికి వంటిట్లోకి వెళ్ళింది. అమ్మ కంగారు పడకుండా నా సెల్ లో మాట్లాడాను. అమ్మ తమ్ముడు ట్యూషన్ నుంచి రాగానే పంపిస్తాను. కంగారు పడకూ అని చెప్పింది. లోపల ఉన్న బెడ్ రూమ్ లోనుంచి ఇద్దరు యువకులు నవ్వుకుంటూ బయటకు వస్తున్నారు. ఎవరా అని తల తిప్పి చూడగానే గుండె ఒక నిముషం లయ తప్పింది..

లెమన్ ఎల్లో ..షర్టు బ్లూ జీన్స్ లో అందంగా వస్తున్నాడు సూరజ్.

ఇక్కడ ఎందుకున్నాడో అర్థం కాలేదు. పక్కనున్న అతను... సూరజ్..రాకరాక వచ్చావు. రాత్రి మా ఇంట్లో భోజనం తినేసి వెళ్ళాలి లేకుంటే అమ్మ ఒప్పుకోదు ..ఇక నీ ఇష్టం అని నవ్వుతూ అంటున్నాడు. సూరజ్ చందూ..ఇంకో సారి వస్తాను. ఇప్పటికి వదిలెయ్ రా అని అంటున్నా డు. ఇద్దరూ హాల్లోకి వచ్చి సడన్‌గా నన్ను చూసి అవాక్కయ్యారు.

ఇంతలో సెల్ మోగింది.

చందూ..తీసి హలో అన్నాడు.అవతలి వైపు ఏమి చెప్పారో కానీ సరే బావా..కంగారు పడకు ఇప్పుడే అమ్మా..నేనూ వచ్చేస్తాం అని ధైర్యం చెబుతున్నాడు. పెద్దావిడ అందరికీ వేడివేడిగా టీ తెచ్చింది.

ఎవర్రా ..ఫోన్ లో అంటూ ఆరా తీసింది. అమ్మా అక్కకు ఇప్పుడే పెయిన్స్ వచ్చాయట..హాస్పిటల్‌కి తీసుకొని వెళుతున్నారు అని బావ ఫోన్ చేశాడు అని చెప్పాడు చందూ. ఆవిడ కాస్త కంగారు పడుతూ దేవుడా..ఈ వర్షం ఇప్పుడే మొదలవ్వాలా..చందూ..పద పద..కారు తియ్యి అని హడావిడి పడింది. సరే అని చందూ.. సూరజ్ ఇప్పుడే వచ్చేస్తా..ఉంటావు కదా అని కార్ కోసం వెళ్ళాడు.

ఆవిడ అమ్మాయీ .. ఇదుగో ఇద్దరూ కాస్త టీ తాగండి. కాస్సేపు ఉండి వాన తగ్గినాక వెళ్ళు అని లోపలికి వెళ్ళి ఏవో కొన్ని సామాన్లు సర్దుకొని కారు హారన్ విని వస్తున్నా వస్తున్నా అంటూ వెళ్ళిపోయింది. కొంచెంసేపు నేనెక్కడ ఉన్నానో నాకేం అర్థం కాలేదు.

అసలు ఇది నిజమా కలా అని అయోమయంలో పడిపోయాను.

సరికొత్త ప్రదేశంలో ..అనుకొని ఏకాంతంలో.. ఎదురుగా ఊపిరి తగిలేంత దగ్గరలో...సూరజ్..ఎలా ఈ ఉద్వేగం ఆపుకోవడం..

ఎలా ఈ ఉద్రేకం నిర్వచించడం... బహుశా నాలాంటి నిశ్చేష్ట స్థితి లోనే ఉన్నట్లు సూరజ్ వైపు నుంచి కూడా మౌనం సెగలా తాకుతోంది. అక్కడున్న ...మౌనాన్ని అమృతంగా మారుస్తూ..

కావ్యా...అంటూ మధురంగా పిలిచాడు. నేను కాస్త సిగ్గుతోనే అతని చూపులతో చూపులు కలిపాను. అతని కళ్ళు ప్రేమని వర్షిస్తున్నాయి.

టీ ఇవ్వవా అన్నాడు. నేను ఎలాగో నన్ను నేను సర్దుకుని కప్పు అతని చేతికందించాను. అతను కప్పుతో పాటు నా చెయ్యినీ అపురూపంగా అందుకున్నాడు. పక్కకి వచ్చి కూర్చున్నాడు.

అతని స్పర్శ నాకు తెలియని తమకాన్ని కలిగిస్తోంది.

ఏమీ చేయాలో.. ఇలాంటి సిచువేషన్ ఎలా హాండిల్ చేయాలో అర్థం కావడం లేదు. అతను మళ్లీ కావ్యా..అని పిలిచాడు. ఈసారి అతని చూపులు ఏదో శృంగార రాయబారం పంపుతున్నాయి. ఆ అల్లరి చూపులు తట్టుకోలేక తలదించుకున్నాను.

కావ్యా...ఐ లవ్ యూ బంగారూ..ఎన్ని రోజులనుంచీ ఈ క్షణం కోసమే ఎదురుచూస్తూ ఉన్నానో తెలుసా...నా నిద్రలేమి బాధ చూసి దేవుడే ఇలాంటి ఏకాంతం కలిపినట్లు ఉన్నాడు...నువ్వంటే నాకు చాలా ఇష్టం బంగారు ..నువ్వు లేకుండా నేను బ్రతకలేను. నీకు నేనంటే ఇష్టం అని నీ చూపులూ ..నవ్వులు నాకెప్పుడో చెప్పాయి. నేను సరియైన సమయం కోసం ఎదురుచూస్తూ ఉన్నాను అని మంద్రమైన గొంతుతో గుసగుసగా చెవిలో చెబుతున్నాడు..

అతని ప్రియమైన మాటలు విని ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా అతని కౌగిలిలో వాలిపోయాను. అతను ఎంతో ప్రేమ తో పెదవిపై ఒక ప్రేమలేఖ వ్రాశాడు. నేను కూడా అంతే ఇష్టంతో బదులిచ్చాను. అలా వెచ్చగా ఒకరినొకరు కౌగిలించుకుని మౌనంగా సంభాషిస్తుంటే బయట వాన తెరిపి ఇచ్చింది.

గేటు చప్పుడు అయ్యింది. మా తమ్ముడూ అక్కా....అని పిలవడం వినిపించింది. నేను గబగబా మా తమ్ముడు లోనికి రాకముందే నా సామాన్ల కవరు తీసుకుని నా సూరజ్ కి ముద్దులతో వీడ్కోలు పలికి బయట పడ్డాను.

ఇది జరిగిన మూడు నెలల్లో ...

సూరజ్ తన తలిదండ్రులనూ..మా పేరెంట్స్ నూ ఒప్పించడం ..ఘనంగా మా పెళ్ళి జరగడం ..

ఒక అందమైన కలలాగా ..ఏ అవాంతరాలు లేకుండా జరిగిపోయింది.

★★★

తొలిరాత్రి..లోనికి అడుగు పెట్టగానే సుడిగాలిలా చుట్టేసి నీతో పాటు వాననీ వెంటబెట్టుకొని వచ్చావా అన్నాడు. నేను కిటికీలో నుంచి బయటకు చూసాను. సన్నని చిరుజల్లులు ఆహ్లాదంగా పుడమి అణువణువూ తమకంతో తడుముతున్నాయి. నేను హుషారుగా అరె..అవును భలే హాయిగా ఉంది..అని సూరజ్ వైపు చూశాను.


అతని కళ్లు కురిపిస్తున్న కోరికల చిరుజల్లులు నా ఒళ్లంతా తడిమేస్తున్నాయి. ఇక తుఫాను తప్పదని హెచ్చరిక జారీ చేస్తున్నాయి. సునామీకైనా నేను సిద్ధంగా ఉన్నానని బిగి కౌగిలితో బదులిచ్చాను. తొలిప్రేమ జల్లులలో తడవసాగాను కిటికీలోంచి కనిపిస్తున్న తొలకరి చిరుజల్లులు క్రమంగా ఉధృతమయ్యాయి.



- గంజాం భ్రమరాంబ
ఎమ్మెస్సీ..ఎమ్.ఫిల్..ఎమ్.ఈడీ.,
9949932918

అతని స్పర్శ నాకు తెలియని తమకాన్ని కలిగిస్తోంది. ఏమీ చేయాలో.. ఇలాంటి సిచువేషన్ ఎలా హాండిల్ చేయాలో అర్థం కావడం లేదు. అతను మళ్లీ కావ్యా..అని పిలిచాడు. ఈసారి అతని చూపులు ఏదో శృంగార రాయబారం పంపుతున్నాయి. ఆ అల్లరి చూపులు తట్టుకోలేక తలదించుకున్నాను.

సూర్య బుడత




హెలీకాప్టర్ ఎగిరేదెలా?

విమానం చేయలేని పనులను కూడా హెలీకాప్టర్ చేయగలదు. రన్‌వే పై పరుగెత్తకుండానే ఉన్న చోట నుంచి నిట్టనిలువుగా పైకి లేవగలదు. కావా లంటే వెనక్కి ఎగరగలదు. ఎగురుతూ కావలసిన చోట ఆగిపోయి ఉండగలదు. గాలిలో పూర్తిగా గుండ్రంగా తిరుగగలదు. ఇన్ని ప్రత్యేకతలతో హెలీకాప్టర్ ఎగరడానికి దానిలోని ప్రధాన భాగాలైన మె యిన్ రోటర్, డ్రైవ్ షాఫ్ట్, కాక్‌పిట్, టెయిల్ రోటర్, లాండింగ్ స్కిడ్స్ దోహదం చేస్తాయి.

మన ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌ను తీసుకొచ్చి తిరగేసి బిగించినట్టుగా హెలికాప్టర్ మీద పెద్ద పెద్ద రెక్కలున్న పంకా ఉంటుంది. ఈ మొత్తం అమరికను 'మెయిన్ రోటర్' అంటారు. ఈ రెక్కలు గిరగిరా తిరగడం వల్లనే హెలికాప్టర్ పైకి లే స్తుంది. అంత బరువైన హెలికాప్టర్‌ను పైకి లేపేటంత 'లిఫ్ట్' (బలం) ఏర్పడేలా రెక్కలను వేగంగా తిప్పడానికి ప్రత్యేకమైన ఇంజను ఉంటుంది. పంకా రెక్కలు హెలికాప్టర్ చుట్టూ ఉండే గాలిని కిందకు నెడతాయి. ఇది చర్య అనుకుంటే, దీనికి ప్రతిచర్యగా హెలికాప్టర్ పైకి లేస్తుంది.

పంకా తిరగడంతో పైకి లేచిన హెలికాప్టర్ దానికి వ్యతిరేక దిశలో గిరగిరా తిరగాలి కదా. మరి దాన్ని ఆపాలంటే, మెయిన్ రోటర్ తిరిగే దిశకు వ్యతిరేకంగా పనిచేసే సమానమైన బలం కావాలి. ఈ బలాన్ని హెలికాప్టర్ తోకకు ఉండే రెక్కలు (టెయి ల్ రోటర్) కలిగిస్తాయి.



ఈ రెక్కలు తిర గడం వల్లనే హెలీకా ప్టర్ పైకి లేచిన తర్వాత స్థిరంగా ఉండ గలుగు తుంది. హెలికాప్టర్ తలమీద, తోక దగ్గర ఉండే రెక్కల్ని ఒకే ఇంజను ద్వారా తిప్పే ఏర్పాటు ఉంటుంది.

ఇక 'కాక్‌పిట్'లో పైలట్ దగ్గర రెండు రకాల కంట్రోల్స్ ఉంటాయి. ఒకటి 'సైకిక్ కంట్రోల్' అయితే, మరొకటి 'కలెక్టివ్ కంట్రోల్'. సైకిక్ కంట్రోల్ ద్వారా పైలెట్ హెలికాప్ట ర్‌ను ముందుకు, వెనక్కి, కుడి ఎడమలకు తిప్పగలుగుతాడు. కలెక్టివ్ కంట్రోల్ ద్వారా పైకి, కిందికి తిప్పగలుగుతాడు. పైలట్ కాళ్ల దగ్గర టెయిల్ రోటర్ వేగాన్ని నియంత్రించే పెడల్స్ ఉంటాయి. ఇన్ని సదుపాయాలున్న హెలీకాప్ట ర్‌ని 75 సంవత్సరాల క్రితం ఐగర్ సికోరస్కీ అనే ఇంజనీరు రూపొందించాడు.

గంటకు ఎన్ని రూపాయలు?

రమ్య సోమవారం, బుధవారం మరియు శుక్రవారం రోజుకు 8 గంటలు, మరియు మంగళవారం మరియు గురువారం, శనివారం రోజుకి 6 గంటలు పనిచేస్తుంది. ఆమెకు ఆదివారం సెలవు. ఆమె వారానికి 378 రూపాయలు సంపాదిస్తుంది. అయితే ఆమె గంటకు ఎన్ని రూపాయలు సంపాదిస్తుంది?

జవాబు : గంటకు 9 రూపాయలు సంపాదిస్తుంది?

ఎంత సొమ్ముతో రంగయ్య తీర్ధయాత్రలకు వెళ్ళాడు?

రంగయ్య కుటుంబం కొంత సొమ్ముతో తీర్ధయాత్రలకు వెళ్ళాడు. తిరుపతిలో తెచ్చిన దాంట్లో 40% ఖర్చు అయింది. దగ్గరలో ఉన్న తిరుచానూర్ లో మిగిలిన సొమ్ములో 35% ఖర్చు అయింది. దగ్గరలో ఉన్న కాళహస్తి లో మిగిలిన సొమ్ములో మూడో వంతు ఖర్చు అయింది. ఇక అక్కడినుండి వెళ్ళేది ఇంటికే కదా అని రూ 175 పెట్టి బొమ్మలు, గాజులు కొన్నాడు. బస్సు టికెట్స్ కి తనదగ్గర ఉన్నదాంట్లో 40% అయిపోయి ఇక జేబులో రూ 190 మిగిలాయి. అయితే ఎంత సొమ్ముతో రంగయ్య తీర్ధయాత్రలకు వెళ్ళాడు?


జవాబు: 2500 రూపాయలు (తిరుపతిలో రూ 1000, తిరుచానూర్ లో రూ 525, కాళహస్తి లో రూ 325, బొమ్మలు, గాజులు రూ 175 బస్సు టికెట్స్ రూ 285, జేబులో ఉన్నవి రూ 190)

కూల్ డ్రింక్స్ ఫ్యాక్టరీ లో ఒక యంతం 6 నిమిషాల్లో, 90 సీసాలకు మూతలకు సీల్ పెట్టగలదు, ఇంకో యంత్రం 9 నిమిషాల్లో, 135 సీసాలకు లేబిల్స్ ని అంటిస్తుంది, మొదటి యంత్రం 135 నిముషాలు పనిచేస్తే, రెండో యంత్రం ఎన్ని నిముషాలలో ఆ సీసాలకు లేబిల్స్ అంటిస్తుంది?

జవాబు : 135 నిమిషాల్లో ఆ సీసాలకు లేబిల్స్ అంటిస్తుంది (నిజం చెప్పాలంటే రెండు మిషన్లు ఒకే స్పీడ్ తో పనిచేస్తాయి)

చామర్తి వెంకట రామ కృష్ణ
-201 మర్కజ్ మర్యాద అపార్ట్మెంట్స్
అడిక్మెట్, హైదరాబాద్ 500044

తేడాలు కనుక్కోండి




చూడ్డానికి బొమ్మలు ఒకేలా ఉన్నా.. వీటిలో తేడాలున్నాయి. అవేంటో కనుక్కోండి చూద్దాం..!

రంగు వేయండి!



దారి కనుక్కోండి...!



ఒక తెలివి తక్కువ స్త్రీ ఒక తెలివైన పురుషుణ్ని అదుపులో పెట్టవచ్చు. కాని అతి తెలివైన స్త్రీని అదుపులో పెట్టడానికి పురుషుడు మూర్ఖుడై వుండాలి. -రుడ్యార్డ్ కిప్లింగ్

వాత్సాయన

మహిళ ఉద్రేకంతో ఊగిపోవాలంటే

మహిళలు సాధారణంగా శృంగారానికి తొలుత అడుగు వేయరు. సెక్స్ కోసం ఆమె వురుషుడ్ని ప్రేరేపించే సంఘటనలు తక్కువగా ఉంటాయి.



ఆమెలో కోరిక రగిలిపోతున్నప్పటికీ సహనం వహిస్తూ ..వురుషుడే ముందు తన కోరికను వెల్లడించాలని కోరుకుంటుంది. అయితే, స్త్రీలు కొన్ని ప్రత్యేక సందర్భాల్లో లేదా పరోక్షంగా తన శృంగార వాంఛను తెలియజేస్తుంటారు. అటువంటి సమయంలో వురుషుడు వెనక్కి తగ్గితే ఆమె కోపంతో బుసలు కొడుతుంది. వురుషుడు ఆ తర్వాత ముందుకు వచ్చినా ఆమె విసిరికొట్టే అవకాశం ఉంది. ఆమె ఆ సమయంలో సత్యభామలా వ్యవహరించవచ్చు. స్త్రీని ముగ్గులోకి దించడానికి వురుషుడు కొన్నిసార్లు ఎక్కువగానే కష్టపడాల్సి ఉంటుంది. స్త్రీలు ఏ మాత్రం చొరవ చూపినా వురుషుడు రెచ్చిపోవడానికి సిద్ధపడుతాడు. కోరికతో రగిలిపోతాడు. అతను మానసికంగా, శారీరకంగా ఆమెను చుట్టేయడానికి సిద్ధపడుతాడు. స్త్రీలో కోరికను రగిలించాలంటే కొన్ని పద్ధతులు పాటించక తప్పదు. స్త్రీలో కామాన్ని ప్రేరేపించ డానికి ఆహ్లాదమైన వాతావరణం ఉండాలని నివుణులు చెబుతున్నారు. అదే సమ యంలో ఉత్సాహం కలిగించే సంభాషణ, ఆనందాన్ని కలి గించే మాటలు జరపాలి. కేవలం శారీరకంగా వురుషుడు ప్రేరేపించినంత మాత్రాన స్త్రీలలో కామోద్రేకం కలగదని అంటున్నారు. ఆమె పట్ల వురుషుడు అమితమైన ప్రేమను ఒలకబోయాలి. . స్త్రీల మనస్తత్వం సున్నితంగా ఉంటుంది కాబట్టి ఎక్కడి నుంచైనా దుర్వాసనలు వచ్చినా, టీవీ లైట్ ఎక్కువైనా, పెద్ద శబ్దాలు చెవికి సోకినా వాళ్లలో రతిక్రడ పట్ల అనాసక్తి ఏర్పడుతుందని నివుణులు చెబుతున్నారు. అందువల్ల శ్రావమ్యమైన సంగీతం, సున్నితమైన కాంతి, ఆహ్లాదకరమైన సువాసనలు వెదజల్లే పడకటిల్లూ, రుచికరమైన ఆహారం స్త్రీలని ఎంతగానో ప్రేరపిస్తాయని అంటున్నారు. ఫోర్ ప్లే అత్యంత ముఖ్యం... నేరుగా అంగప్రవేశం చేయడానికి వురుషుడు ఎప్పుడు కూడా ప్రయత్నించకూడదు. మెల్లగా వివిధ పద్ధతుల్లో ఆమెను సెక్స్‌కు సిద్ధపడాల్సి ఉంటుంది. అంటే ఫోర్ ప్లే చేయాలి. ఆమె కళ్లలోకి కోరికతో చూడదడం,

సుదుటి మీద నో, తల మీదనో చుంబించడం, వెండ మీదా, భుజాలమీదా స్పర్శించడం స్త్రీలో కామోద్రేకానికి వురికొలువుతాయి. వురుషులు కొన్ని మసాజ్ మెళుకవలు కూడా నేర్చుకోవడం మంచిది. ముఖ్యంగా.. స్త్రీ ఎక్కువగా తమ వురుషభాగస్వామి తమ శరీరంలోని అంగాలను మృదువుగా స్పర్శించాలని, శరీరమంతా చేతులతో మార్దవంగా రాయాలనీ ఆశిస్తుంది. కానీ అలా చేయాల్సిందిగా నోటితో చెప్పడానికి ఇష్టప డదు. అలా చెప్పడానికి ఆమె సిగ్గుపడు తుంది. అందువల్ల బాడీ లాంగ్వేజ్ ద్వారా, ముఖకవళికల ద్వారా, అంగాల చలనం ద్వారా మహిళలోని మనోభా వాలను గ్రహించి అందుకు అను గుణంగా వ్యవహరిం చాల్సి ఉంటుంది. మొరటుతనం అసలే కూడదు... స్థనాలను గానీ పిరుదులను గానీ పట్టుకుని లేదా నోటీ ద్వారా మొరటుగా ప్రవర్తించకూ డదు. వాటిని సున్నితంగా మృదువుగా స్పర్శిస్తూ పోవాలి. ఆమెలో కామోద్రేకం రగిలిన తర్వాత తనకి ఏం కావాలో చెప్పేస్థాయికి ఆమె వస్తుంది. అప్పుడు వురుషుడు ఆమె కోరికల మేరకు రెచ్చిపోవచ్చు.

సుతారమైన చుంబనాలు... స్త్రీలోని ఏ అంగమైనా చుంబనాలతో మత్తిల్లే స్థితిని ఆమెకు కల్పిస్తుంది. అందువల్ల సందేహించకుండా ఆమె శరీరంలోని ప్రత్యణువునూ ముద్దులతో ముంచెత్తవచ్చు. ఏయే ప్రదేశాల్లో చుంబిస్తూ ఉంటే ఆమె ఎక్కువగా ఉద్రేకం చెందుతుందో రంగంలోకి దిగిన కొద్దీ తెలుస్తుంది. ఆయా ప్రదేశాలని చుంబించడం వల్ల ఆమె రతి రాసక్రడకు ముందుగానే మత్తిల్లుతుంది. మాటలతో ఉద్రేకం బుసలు కొడుతుంది. ఆమె అందాలను, కట్టుబోట్టులనీ చాలా ప్రేమపూరితంగా ప్రశంసిస్తే ఎంతో సంతోషిస్తుంది. ఆమె మాటలను వింటూ అందుకు అనువుగా ప్రతిస్పందిస్తూ పోతే కూడా ఆమె ఇష్టపడుతుంది. దానివల్ల ఆమె తన జీవిత భాగస్వామితనను ఎంతగానో ప్రేమిస్తున్నాడని నమ్ముతుంది. దానివల్ల ఆమెకి తెలియకుండానే ఆమెలో కామోద్రేకం కలుగుతుంది.

సుతారమైన చుంబనాలు... స్త్రీలోని ఏ అంగమైనా చుంబనాలతో మత్తిల్లే స్థితిని ఆమెకు కల్పిస్తుంది. అందువల్ల సందేహించకుండా ఆమె శరీరంలోని ప్రత్యణువునూ ముద్దులతో ముంచెత్తవచ్చు. ఏయే ప్రదేశాల్లో చుంబిస్తూ ఉంటే ఆమె ఎక్కువగా ఉద్రేకం చెందుతుందో రంగంలోకి దిగిన కొద్దీ తెలుస్తుంది. ఆయా ప్రదేశాలని చుంబించడం వల్ల ఆమె రతి రాసక్రడకు ముందుగానే మత్తిల్లుతుంది. మాటలతో ఉద్రేకం బుసలు కొడుతుంది. ఆమె అందాలను, కట్టుబోట్టులనీ చాలా ప్రేమపూరితంగా ప్రశంసిస్తే ఎంతో సంతోషిస్తుంది.

క్రైం స్టోరీ

దేశంలో బ్లూ (వే) హెల్ !

దేశంలో బ్లూవేల్ దారుణాలు కొనసాగుతూనే ఉన్నాయి. బ్లూవేల్ భూతం సృష్టించిన ప్రకంపనలు ఇప్పట్లో సద్దుమణిగేలా కనిపించడం లేదు. ప్రమాదకర బ్లూవేల్ ఇంటర్నేట్ గేమ్ యువత ప్రాణాలతో చెలగాటమాడుతోంది. దీని సవాల్‌కు స్పందించి ఇప్పటికే పలువురు చిన్న పిల్లలు, యువత ప్రాణాలు కోల్పోగా, ఎంతోమంది మృత్యువుకు దగ్గరగా వెళ్లొచ్చారు. రాజస్థాన్‌లోని జోథ్‌వూర్‌లో ఓ 17 ఏళ్ల అమ్మాయి చేతిపై బ్లూవేల్ ఆకృతిని కత్తితో గీసుకొని.. చెరువులోకి దూకేసింది.

అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో ఆ అమ్మాయి చెరువులో దూకినప్పటికీ.. అదృష్టశాత్తు స్థానికులు గుర్తించడంతో ఆమె ప్రాణాలు దక్కాయి. గజ ఈత గాళ్లు చెరువు నుంచి ఆమెను కాపాడారు. పోలీసులు ఆమెను తల్లిదండ్రులకు అప్పగించారు. బాధిత అమ్మాయి బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బీఎస్ఎఫ్) జవాను కూతురు. మార్కెట్‌కు వెళుతున్నానంటూ స్కూటర్ మీద బయటకు వచ్చిన ఆమె తిరిగి ఇంటికి వెళ్లలేదు. తల్లిదండ్రులు ఫోన్ చేస్తే.. రోడ్డుపై దొరికిందంటూ ఎవరో ఓ వ్యక్తి ఫోన్ ఎత్తి మాట్లాడారు. దీంతో అమ్మాయి గురించి ఆందోళన చెందిన తల్లిదండ్రులు ఆమెను వెతకడం ప్రారంభించారు. సాయంత్రం సమయంలో చెరువు సమీపంలో ఆమె స్కూటర్ మీద చక్కర్లు కొట్టినట్టు స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో సమీపంలో ఉన్న కొండమీద నుంచి ఆమె చెరువులోకి దూకేసింది. అక్కడే ఉన్న కొంతమంది గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. గజ ఈతగాళ్లతో వచ్చిన పోలీసులు అమ్మాయి ప్రాణాలు కాపాడారు. అమ్మాయి చేతిమీద బ్లూవేల్ ఆకృతి కత్తితో గీసి ఉందని, తన చివరి టాస్క్ పూర్తి చేసేందుకు చెరువులోకి దూకానని ఆమె చెప్పినట్టు పోలీసులు తెలిపారు. అయితే ప్రియ ఇంకా ఆ గేమ్ మాయలోంచి బయటపడలేదు.. రెండోసారి ఆత్మహత్యాయత్నం చేసింది. నిద్ర మాత్రలు మింగి ప్రాణాలు తీసుకోబోయింది. సకాలంలో గుర్తించి ఆస్పత్రికి తరలించడంతో గండం గడిచింది. ఇంటెన్సివ్ కేర్‌లో ఉంచి ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ఈ ఉదంతం తర్వాత కూడా బ్లూవేల్ నుంచి ఆమె పూర్తిగా బయట పడకపోవడంతో తాజాగా మరోసారి ఆత్మహత్యకు యత్నించింది.

బ్లూవేల్' వలలో బ్యాంక్ ఉద్యోగిని

బ్లూవేల్ క్రీడలో నిమగ్నమైన వుదుచ్చేరి రాష్ట్రంలోని ఓ బ్యాంక్ ఉద్యోగిని ఆత్మ హత్యాయత్నం చేసింది. వుదుచ్చేరి వర్సిటీ విద్యార్థి శశిహందాబోరి బ్లూవేల్ క్రీడకు బలికావడంతో అప్రమత్తమైన పోలీసులు సోషల్ మీడియాలో ఈ క్రీడ పర్యవసానాన్ని ప్రస్తావిస్తూ అవగాహన కల్పిస్తున్నా..దీని ప్రకంపనలు మాత్రం సద్దుమణగడం లేదు. ఇదిలా ఉండగా వుదువై ఉప్పళంకు చెందిన బ్యాంకు ఉద్యోగిని ప్రియ బ్లూవేల్ క్రీడలో తీవ్రంగా నిమగ్నమయ్యారు. రాత్రిఈ ఆమె తన కుటుంబీకులతో కలసి ఇంట్లో నిద్రించారు. తెల్లవారుజాము నాలుగు గంటల సమయంలో తన సహోద్యోగులకు ఫోన్‌చేశారు. అందులో ఫోన్ తీసిన ఒకరికి తాను ఎక్కడున్నానో తనకు తెలియడం లేదని కలత చెందారు. కొంతసేపటికి మళ్లీ ఫోన్‌చేసి తాను బీచ్‌లో ఉన్నానని, అక్కడ టీ తాగేందుకు రమ్మని ఆహ్వానించారు. ఆ తర్వాత ప్రియ మళ్లీ ఫోన్‌చేసి తాను ఇంట్లో ఉన్నట్లు తెలిపి ఫోన్ స్విచాఫ్ చేశారు. ప్రియ బ్లూవేల్ క్రీడకు బానిస కావడం.. తద్వారా మతిస్థిమితం కోల్పోయినట్టు గ్రహించిన సహోద్యోగి వెంటనే మరో సహోద్యోగి అయిన గిరిధరన్‌కు సమాచారం అందించారు. ఆయన పోలీసులకు తెలిపారు. పోలీసులు ప్రియ ఇంటికి వెళ్లగా ఆమె అక్కడ కనిపించలేదు. వెంటనే ఆమె తల్లిదండ్రులను తీసుకుని బీచ్ రోడ్డుకు వెళ్లి ప్రియను గుర్తించారు. ప్రియ ఆత్మహత్య చేసుకునేందుకు అక్కడికి వచ్చినట్లు తెలుసుకున్నారు. ఆమెను అదువులోకి తీసుకుని తల్లిదండ్రులను విచారిస్తున్నారు.



బ్లూ వేల్ ను బ్లాక్ చేసిన తమిళనాడు

మధురైకి చెందిన విఘ్నేష్ అనే యువకుడు గత నెల 30న బ్లూ వేల్ ఆటతో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు కాగా, గేమ్ కు బానిసలై టీనేజర్లు ప్రాణాలు తీసుకోవటంపై తక్షణమే స్పందించాలంటూ మద్రాస్ హైకోర్టు మధుర బెంచ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో తమిళనాడు ప్రభుత్వం బ్యాన్ చేసేసింది. ప్రమాదకరంగా మారిన ఈ ఆటను ఆన్ లైన్ బ్లాక్ చేసినట్లు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, మద్రాస్ హైకోర్టులోని మధురై బెంచ్ కు ఈ విషయాన్ని తెలియజేశారు. కోర్టు ఆదేశాలతో బ్లూ వేల్ గేమ్ ను బ్లాక్ చేశామని.. సోషల్ మీడియాలో వీటి లింకులను షేర్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీస్ శాఖ ప్రకటించింది. రష్యా నుంచి మొదలైన బ్లూ వేల్ గేమ్ భూతం ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటివరకు వందల మంది ప్రాణా లను బలి తీసుకుంది. మరి తమిళనాడు ప్రభుత్వం తరహాలోనే దేశం లోని ఇతర రాష్ట్రాలు కూడా ఈ గేమ్ పై స్పందించాల్సి అవసరం ఉంది. లేదంటే చాపకింద నీరులా విస్తరిస్తున్న ఈ గేమ్ ప్రస్తుతం వందల ప్రాణాలను బలితీసుకున్న ఈ గేమ్ భవిష్యత్తులో వేలాది ప్రాణా లను బలితీసుకోవడం ఖాయం. అంతే కాకుండా తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు స్మార్ట్ ఫోన్‌లు కొనివ్వడం కాదు.వారు దానితో ఏంచేస్తు న్నారో గమనించాలి. లేదంటే తమ పిల్లల భవిష్యత్తును తామే నాశనం చేసిన వారు ఖావడం ఖాయం.

జాతకం

లేవగానే అద్దాన్ని చూశారా

చాలామంది ఉదయం లేవగానే అద్దాన్ని ముందుగా చూసి అందులో తమ ముఖాన్ని



చూసుకుంటుంటారు. చాలామంది ఇలాగే చేస్తుంటారు. లేవగానే అద్దాన్ని చూడకూడదని కొంతమంది చెబుతుంటారు. అది తప్పు. అద్దాన్ని చూడడంతో పాటు వీరిని చూస్తే ఎంత మేలో మీరే చూడండి.

ఉదయం నిద్రలేవగానే అద్దగాన్ని గానీ, ఆవునుగానీ, భార్యను గానీ, తల్లిదండ్రులు గానీ చూడాలని పూర్వీకులు చెబుతుంటారట. అద్దాన్ని లక్ష్మీదేవి నివాస స్థానంగా చెబుతుంటారు. కాబట్టి అద్దాన్ని ఉదయాన్నే చూస్తే చాలా మంచిదట. ఆవు సకల దేవత స్వరూప మని సకల శాస్త్రాలు చెబుతున్నాయట. అందుకే ఆవును ఉదయాన్నే చూస్తే చాలా మంచిదట. ఉదయం అర్ధాంగి చూస్తే చాలా మంచిదట. అర్ధాంగి భర్త కోసమే నోములు, వ్రతాలు చేస్తుందట. అందువల్ల ఉదయాన్నే భార్య ముఖం చూసినా చాలా మంచిది. ఇక తల్లిదండ్రులను ఉదయాన్నే చూస్తే సాక్షాత్ లక్ష్మీనారాయణులు, శివపార్వతులను చూసినట్లేనట.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....

పుట్టిన తేదీ : ....

పుట్టిన సమయం : ....

పుట్టిన ఊరు (మండలం) : ....

ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.



10-9-2017 నుండి 16-9-2017 రాశిఫలం



మేషం:Aries(**అశ్విని, భరణి, కృత్తిక - 1**) :వ్యాపారాల్లో మొహమాటం వీడి లౌక్యం ప్రదర్శించండి. స్త్రీలు షాపింగ్‌లోనూ, కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి. అనవసర విషయాలకు దూరంగా ఉండటం మంచిది. ఎంతటి కష్టాన్నైనా మనోధైర్యంతో ఎదుర్కొంటారు. రుణ యత్నం వాయిదా పడుతుంది. మతిమరుపు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటారు.



వృషభం:Taurus (**కృత్తిక - 2,3,4, రోహిణి, మృగశిర - 1,2**):: ఏదైనా స్థిరాస్తి కొనుగోలు లేక అభివృద్ధి చేయాలనే దిశగా మీ ఆలోచనలు వుంటాయి. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. ఏ విషయాన్ని తెగే వరకూ లాగటం మంచిది కాదు. సోదరీ సోదరుల మధ్య అభిప్రాయ భేదాలు పట్టింపులు చోటుచేసుకుంటాయి. రవాణా రంగంలోని వారికి చికాకు తప్పదు.



మిధునం: Gemini (**మృగశిర -3,4 ,3,4, ఆరుద్ర, పునర్వసు-1,2,3**) దైవ, పుణ్య కార్యాలకు ధనం విరివిగా వ్యయం అవుతుంది. తలపెట్టిన పనుల్లో విఘ్నాలు చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులకు ప్రేమ వ్యవహారాలు అనుకూలించవు. కుటుంబ సభ్యులతో వివాదాలు తలెత్తుతాయి. సంఘంలో మంచి గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగస్తులకు ఏకాగ్రత, అంకితభావం ముఖ్యం.



కర్కాటకం: Cancer(**పునర్వసు -4**, విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం ద్వారా అస్వస్థతకు లోనవుతారు. ఇంటా బయటా ఒత్తిడి, చికాకులు అధికమవుతాయి. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. వృత్తి ఉద్యోగ బాధ్యతల్లో తప్పిదాలు దొర్లే ఆస్కారం ఉంది. మీ సంతానానికి కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు.



సింహం:Leo (**మఖ, పుబ్బ, ఉత్తర -1**): ఆర్థిక ఒడిదుడుకులు తలెత్తిన మిత్రుల సహకారం వల్ల సమసిపోగలవు. సంఘంలో మంచి గుర్తింపు లభిస్తుంది. భాగస్వామిక చర్చల్లో మీ ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుంది. ముఖ్యులతో సంభాషించేటప్పుడు ఆచితూచి వ్యవహరించడం మంచిది. ఉద్యోగస్తులు అధికారుల వేధింపులు, సహోద్యోగులతో చికాకులు తప్పవు.



కన్య: Virgo (**ఉత్తర - 2,3,4, హస్త, చిత్త -1,2**): మీ ఆదాయం పెంచుకునేందుకు కొత్త మార్గాలు అన్వేషిస్తారు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. నిరుద్యోగులకు ఒక ప్రకటన ఆశ్చర్యం కలిగిస్తుంది. ఆకస్మికంగా ప్రయాణం చేయాల్సి వస్తుంది. సోదరులతో స్వల్ప అభిప్రాయ భేదాలు తలెత్తుతాయి.



తుల: Libra (**చిత్త -3,4, స్వాతి, విశాఖ -1,2,3**) బ్యాంకింగ్, ఫైనాన్స్, చిట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. మీ శ్రీమతి సూటిపోటి మాటలు అసహనం కలిగిస్తాయి. విదేశీ వ్యవహారాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. శత్రువులు మిత్రులుగా మారుతారు.



వృశ్చికం: Scorpio (**విశాఖ -4** విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం ద్వారా అస్వస్థతకు లోనవుతారు. పెరిగిన ధరలు, చాలీచాలని ఆదాయంతో సతమతమవుతారు. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేస్తారు. సమావేశానికి ఏర్పాట్లు చేయడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి.



ధనుస్సు: Sagittarius (**మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ -1**): మీ సంతానంతో ఉల్లాసంగా గడువుతారు. ఎప్పటి నుంచో వాయిదా పడుతున్న సమస్యలు ఒక కొలిక్కి రాగలవు. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ రంగాల వారికి సమస్యలు తప్పవు. ఆహార, ఆరోగ్య విషయాలపై శ్రద్ధ వహించండి. బంధుమిత్రుల రాకతో గృహంలో కొత్త వాతావరణం నెలకొంటుంది.



మకరం: Capricorn (**ఉత్తరాషాఢ -2,3,4, శ్రవణం, ధనిష్ఠ -1,2**):ఆర్థిక ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉంది. విద్యార్థులు అత్యుత్సాహం ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రతి వ్యవహారం మీకు అనుకూలంగా ఉంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. వైద్యులకు సంతృప్తి చేకూరుతుంది. గతంలో చేజారిన పత్రాలు చేతికి అందుతాయి.



కుంభం:Aquarius (**ధనిష్ఠ-3,4, శతభిష, పూర్వాభాద్ర- 1,2,3** కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లు, ప్లీడరు గుమస్తాలకు చికాకులు తప్పవు. ఊహించని ఖర్చులు అధికం కావడం వలన ఆందోళన చెందుతారు. నరాలు, కళ్ళు, తలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. స్త్రీలకు పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. ఇతరుల సహాయం అర్థించడం వల్ల మీ గౌరవానికి భంగం కలుగవచ్చు.



మీనం:Pisces (**పూర్వాభాద్ర -4**, ఆర్థిక పరిస్థితి నిరాశ కలిగించినా అవసరాలు తీరుతాయి. వృత్తి, వ్యాపారులకు పురోగతి కానవస్తుంది. బ్యాంకు పనులు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగస్తులు, ధనప్రలోభాలకు దూరంగా ఉండాలి. రాజకీయనాయకులకు దూర ప్రయాణాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెలకువ అవసరం. పనుల్లో జాప్యం తప్పదు.

నిద్రపోయి కలగన్నాను బ్రతుకంతా సుందరమని. మేలుకొని కనుగొన్నాను బ్రతుకు పెద్ద బాధ్యత అని. -గొథె

ఆ దర్గాలో కూర్చొని కళ్లు మూసుకుని మౌనంగా కొద్ది నిమిషాలు ధ్యానిస్తే అంతులేని శాంతి లభిస్తుంది. ఏది కావాలని అర్థిస్తే ఆ పని జరిగి తీరుతుంది. మనసంతా ఏదో తెలియని కొత్త శక్తి... ఆధ్యాత్మికంగా ఎనలేని సంతృప్తి...మరికొన్నాళ్లకు సరిపడ ఆత్మశక్తి ఇనుమడిస్తుంది. అందుకే అది దేశంలోనే ఓ ప్రముఖ ఆధ్యాత్మిక శిఖరంగా వెలుగొందుతోంది. ప్రఖ్యాతి చెందిన కడప పెద్దదర్గాలో సంవత్సరానికి మొత్తం 11 ఉరుసులు నిర్వహిస్తారు. ఇందులో ప్రస్తుతం జరుగుతున్న పెద్ద ఉరుసు ప్రధానమైనది. వైఎస్సార్‌జిల్లా కడప నగరంలోని అస్థానా-ఏ- మగ్దూమ్ ఇలాహీ (అమీన్‌పీర్ దర్గా) దేశంలోని గొప్ప దర్గాలలో ఒకటి. దక్షిణ భారత అజ్మీర్ గా పేరుగాంచిన ఈ దర్గాను నిరుపేదల నుంచి కోటీశ్వరుల వరకు నిత్యం వందలాది మంది భక్తులు సేవిస్తుంటారు. దర్గాలో అడుగిడిన ప్రతి ఒక్కరూ తొలుత ప్రధాన గురువులైన హజరత్ ఖ్వాజా సయ్యద్‌షా పీరుల్లా మాలిక్ సాహెబ్ మజార్‌ను దర్శించుకుంటారు. అనంతరం అదే ప్రాంగణంలోని హజరత్ సయ్యద్‌షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ మజార్‌తోపాటు ఆ వంశానికి చెందిన ఇతర గురువులందరి మజార్లను దర్శించుకుంటారు. సంపూర్ణ భక్తివిశ్వాసాలతో పూల చాదర్ సమర్పించి ప్రార్థనలు చేస్తుంటారు.



కటాక్షించే కడప దర్గా

గురువుల ఆగమనం

16వ శతాబ్దంలో కర్ణాటకలోని బీదర్ ప్రాంతం నుంచి ఖ్వాజా సయ్యద్‌షా పీరుల్లా మాలిక్ సాహెబ్ తన సతీమణి, ఇరువురు కుమారులు (హజరత్ ఆరీఫుల్లా హుసేనీ, హజరత్ అహ్మద్ హుసేనీ సాహెబ్), ఫకీర్లు, ఖలీఫాలతో కలిసి ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చారు. అప్పట్లో సిద్ధవటం నవాబైన నేక్‌నామ్‌ఖాన్ ఈ గురువుల మహిమల గురించి విని స్వయంగా దర్శించుకుని ప్రియ భక్తునిగా మారారు. గురువుల సన్నిధిలో స్థానం లభించిన తర్వాత ఆయనకు ప్రతి విషయంలోనూ విజయాలే లభించాయి. దీంతో ఆయన కోరికపై గురువులు ఈ ప్రాంతంలోనే ఆధ్యాత్మిక బోధనలు చేస్తూ స్థిరపడ్డారు.

జీవ సమాధి

ఆధ్యాత్మిక బోధనలతోపాటు హజరత్ పీరుల్లా మాలిక్ ఎన్నో మహిమలు చూపేవారు. దాంతో భక్తుల సంఖ్య నానాటికీ పెరగడంతో గిట్టనివారు ఇంకా



గొప్ప మహిమలు చూపాలంటూ కోరారు. సజీవంగా సమాధి కావాలని, మూడవరోజు మజార్ నుంచి బయటికి వచ్చి కనిపించాలని సవాలు విసిరారు. దాన్ని ఆయన చిరునవ్వుతో స్వీకరించి మొహర్రం 10వ రోజు (షహదత్) తన పెద్దకుమారుడు హజరత్ ఆరీఫుల్లా హుసేనీకి బాధ్యతలు అప్పగించి వందలాది మంది భక్తుల సమక్షంలో నేలను చీలమని ఆదేశించి సజీవ సమాధి అయ్యారు. మూడవరోజు ఆయన మజార్‌కు ఓవైపున నమాజు చేస్తూ కనిపించడంతో అందరూ ఆ అద్భుతాన్ని తిలకించి ఆనంద పరవశులయ్యారు. గిట్టనివారు సైతం ఆయన శిష్యులుగా మారారు. అనంతరం దర్గా ఆయన పెద్ద కుమారుడు హజరత్ ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ నిర్వహణలో సాగింది. చిన్న కుమారుడు హజరత్ అహ్మద్ హుసేనీ సాహెబ్ నందలూరు కేంద్రంగా బోధనలు సాగించారు.

మహా తపస్వి

దర్గా వ్యవస్థాపకులు హజరత్ సయ్యద్‌షా పీరుల్లా మాలిక్ అయినా ఇక్కడ జరిగే పెద్ద ఉరుసు మాత్రం ఆరీఫుల్లా హుసేనీ పేరిటే జరుగుతుంది. ఈయన 40 సంవత్సరాలపాటు తాడిపత్రి అడవుల్లో, తర్వాత కడప ప్రాంతంలోని శేషాచల అడవుల్లో (వాటర్ గండి ప్రాంతంలో) 23 సంవత్సరాలు కఠోర తపస్సు చేశారు. ఆయన తపశ్శక్తికి ప్రతీకగానే దర్గాలోని ఆయన మజార్ మిగతా అన్నిటికంటే ఎత్తుగా ఏర్పాటు చేశారు. దర్గాకు వచ్చే భక్తులు ప్రధాన గురువులైన హజరత్ పీరుల్లా మాలిక్ సాహెబ్‌ను దర్శించుకున్న అనంతరం హజరత్ ఆరీఫుల్లాహుసేనీ సాహెబ్ దర్గాను కూడా దర్శించు కుంటారు.

సేవా-ప్రజ్ఞల ప్రతిరూపం

ప్రస్తుత పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ బాల్యంలో సకల మతగ్రంథాలను అధ్యయనం చేశారు. కేవలం ఆధ్యాత్మికంగానే కాకుండా దర్గా కేంద్రంగా అమీన్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలను కూడా చేపడుతున్నారు. తమ ఖర్చులతోనే పేద వర్గాలకు సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నారు. దర్గా శిష్యులందరికీ అక్కడే లంగర్ ద్వారా మూడు పూటల భోజనం, వసతి కల్పిస్తున్నారు. ప్రతివారం వందలాది మంది రోగులకు ఉచితంగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. జోధా అక్బర్ సినిమాలో

> ఈ దర్గాను మత సామరస్యానికి ప్రతీకగా పేర్కొంటారు. ఇక్కడ జరిగే ఉరుసు ఉత్సవాలకు దాదాపు సగం మంది ముస్లిమేతరులు హాజరవుతారు. ప్రతిరోజు దర్గాను దర్శించుకునే భక్తుల్లో 30 శాతం మంది ముస్లిమేతరులు ఉంటారు. ఈ దర్గాలోని పెద్ద ఉరుసు నిర్వహణకు అంతా తమ వంతుగా సహకరిస్తారు.

ఖ్వాజా-రే- ఖ్వాజా పాటను వినే ఉంటారు కదూ! దీన్ని రాసింది ఏ సినిమా రచయితో అనుకుంటున్నారా? అదేం కాదు.. ఖాసిఫ్ కలం పేరుతో కడప పెద్దదర్గా ప్రస్తుత పీఠాధిపతి హజరత్ సయ్యద్‌షా ఆరీఫుల్లా హుసేనీ సాహెబ్ ఆ పాటను రచించారు. ఆ పాట సూపర్‌హిట్ అయి భారతదేశాన్ని ఉర్రూతలూగించింది. అల్ రిసాలా హిందీ సినిమాలో కూడా ఆయన మర్‌హబా...యా ముస్తఫా... గీతాన్ని రాశారు. అదికూడా పెద్ద విజయం సాధించింది. ఎవరి నుంచి ఎలాంటి చందాలు స్వీకరించని వీరు... గీత రచన వంటి వాటిపై వచ్చే ఆదాయంతోనే సువిశాలమైన దర్గా సంస్థానాన్ని ఒంటిచేత్తో నడిపిస్తున్నారు.

మత సామరస్యం

ఈ దర్గాను మత సామరస్యానికి ప్రతీకగా పేర్కొంటారు. ఇక్కడ జరిగే ఉరుసు ఉత్సవాలకు దాదావు సగం మంది ముస్లిమేతరులు హాజరవుతారు. ప్రతిరోజు దర్గాను దర్శించుకునే భక్తుల్లో 30 శాతం మంది ముస్లిమేతరులు ఉంటారు. జిల్లాలో ఇలాంటి గొప్ప దర్గా ఉన్నందుకు వైఎస్సార్ జిల్లా వాసులు ఎంతో గొప్పగా భావిస్తుంటారు. ఈ దర్గాలోని పెద్ద ఉరుసు నిర్వహణకు అన్ని ప్రభుత్వ శాఖలు తమ వంతుగా సేవలందిస్తున్నాయి.

ప్రముఖులెందరో...

ఈ దర్గాను హిందీ, తెలుగు, తమిళ సినీ ప్రముఖులందరూ తరచు దర్శించుకుంటుంటారు. అమితాబ్ కుటుంబ సభ్యులతోపాటు అమీర్‌ఖాన్, అక్షయ్‌కుమార్, అనిల్‌క పూర్ తమిళ సినీ నటులు సూర్య, విజయ్, దర్శకుడు మురగదాస్, లారెన్స్ తదితరులు, తెలుగు సినీ రంగానికి చెందిన దాదావు అందరూ దర్గా గురువుల దర్శనం చేసుకుంటుంటారు.

ప్రముఖ రాజకీయ నాయకులు కూడా దర్గాను దర్శించుకుని ఆశీస్సులు పొందు తుంటారు. ఆస్కార్ గ్రహీత, ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్గాలో జరిగే 11 గంధం ఉత్సవాలకు తప్పక హాజరవుతూ ఉంటారు. ఈ దర్గా గురువుల దయతోనే తాను ఈ స్థాయికి వచ్చానని ఆయనకు ప్రగాఢ విశ్వాసం.







సమంత







పిడపర్తి వారి 2018 తెలుగు పంచాంగ క్యాలెండర్

బ్రహ్మశ్రీ పిడపర్తి వీరేశ్వరశాస్త్రి మరియు సోదరులచే రచింపబడినది. పొదగట్లపల్లి. ఫోన్: 08855-256064,9490879850,9299651639.

శ్రీహేమలంబ నామ సంవత్సర
పుష్య శు.చతుర్దశి సోమవారము నుండి
మాఘ శు.పూర్ణిమ బుధవారము వరకు
శాలిశకం 1939 పౌష 11 నుండి మాఘ 11 వరకు

2018
JANUARY జనవరి

తేది.	సూ.ఉ.	సూ.అ
1	6.34	5.38
8	6.36	5.43
15	6.37	5.45
22	6.38	5.52

SUN ఆది సా.దు.4.14ల4.58 రా.కా.సా.4.19ల5.42	Subscribe MOHAN PUBLICATIONS వివిధ దేవతా స్తోత్రాలు ఆడియో వింటూ, ఆ స్తోత్రాన్ని పారాయణ చేసే విధముగా వీడియోలు అప్‌లోడ్‌చేయబడినవి	**7** షష్ఠి సా. 4.04 ఉత్తరఫల్గుణి రా.1.10 ఉ.వ.8.30ల10.05	**14** త్రయోదశి రా.2.31 జ్యేష్ఠ మ.1.14 రా.వ.10.15ల12.03	**21** చవితి మ.3.34 పూర్వాభాద్ర పూర్తి మ.వ.12.20ల2.03	**28** ఏకాదశి ప.8.38 ద్వాదశి తె.5.18 మృగశిర రా.1.42 ప.వ.9.07ల10.33
MON సోమ ప.దు.12.28ల1.12 మ.దు.2.41ల3.25 రా.కా.ఉ.7.59ల9.21	**1** చతుర్దశి ప.11.45 మృగశిర మ.2.53 రా.వ.10.12ల11.36	**8** సప్తమి మ.3.47 హస్త రా.1.46 ప.వ.9.47ల11.25	**15** చతుర్దశి తె.5.11 మూల సా.4.19 ప.వ.2.31ల4.19 రా.వ.3.08ల4.56	**22** పంచమి సా.4.25 పూర్వాభాద్ర ఉ.7.06 సా.వ.5.07ల6.47	**29** త్రయోదశి రా.1.53 ఆరుద్ర రా.11.04 ప.వ.9.11ల10.37
TUE మంగళ ప.దు.8.48ల9.32 రా.దు.10.49ల11.33 రా.కా.మ.2.52ల4.15	**2** పూర్ణిమ ఉ.7.54 బ.పాడ్యమి తె.4.08 ఆర్ద్ర ప.11.47 రా.వ.10.17ల11.41	**9** అష్టమి సా.4.15 చిత్త రా.3.04 ప.వ.10.12ల11.53	**16** అమావాస్య పూర్తి పూర్వాషాఢ సా.7.22 తె.వ.4.21ల6.09	**23** షష్ఠి సా.4.40 ఉత్తరాభాద్ర ఉ.8.08 రా.వ. 8.21ల9.59	**30** చతుర్దశి రా.10.23 పునర్వసు రా.8.18 ప.వ.9.41ల11.06 రా.వ.3.24ల4.49
WED బుధ ప.దు.11.45ల12.29 రా.కా.మ.12.07ల1.30	**3** విదియ రా.12.38 పునర్వసు ప.8.48 పుష్యమి తె.6.07 ప.వ. 3.54ల5.20	**10** నవమి సా.5.25 స్వాతి తె.5.01 ప.వ.9.07ల10.51	**17** అమావాస్య ఉ.7.47 ఉత్తరాషాఢ రా.10.18 రా.వ.2.45ల4.32	**24** సప్తమి సా.4.17 రేవతి ప.8.34 తె.వ.4.23ల5.58	ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద, ధర్మశాస్త్రాది అనేక విషయాలు తెలుసుకోండి... mohan publications Like నచ్చిన పోస్టులు షేర్ చేయగలరు
THU గురు ప.దు.10.17ల11.01 మ.దు.2.43ల3.27 రా.కా.మ.1.30ల2.53	**4** తదియ రా.9.32 ఆశ్రేష రా.3.54 సా.వ. 5.44ల7.11	**11** దశమి సా.7.11 విశాఖ పూర్తి ప.వ.11.11ల12.57	**18** మాఘ శు.పాడ్యమి ఉ.10.13 శ్రవణం రా.1.02 తె.వ.5.26ల	**25** అష్టమి మ.3.14 అశ్వని ఉ.8.21 సా.వ.5.30ల7.10	పండుగలు 1 ఆంగ్ల సంవత్సరాది 6 ఎసిఫని 12 మత్రత్రయ ఏకాదశి 13 భోగి 14 మకర సంక్రాంతి 15 కనుమ, మాస శివరాత్రి 16 ముక్కనుము బొమ్మలనోమ్ము ప్రా॥, సర్వే (చొల్లంగి) అమావాస్య 18 చంద్రదర్శనం 20 కుంభమానం 22 శ్రీపంచమి 24 రథసప్తమి 25 భీష్మాష్టమి 26 గణతంత్రదినోత్సవం 28 శ్రీవైష్ణవమాధ్వ ఏకాదశి 31 మహామాఘి (చంద్రగ్రహణం)
FRI శుక్ర ప.దు.8.48ల9.32 మ.దు.12.30ల1.14 రా.కా.ప.10.46ల12.08	**5** చవితి సా.7.00 మఘ రా.2.16 మ.వ. 3.05ల4.35	**12** ఏకాదశి రా.9.23 విశాఖ ఉ.7.27 ప.వ.11.55ల1.42	**19** విదియ మ.12.22 ధనిష్ఠ రా. 3.28 ...శే.వ.7.12కు	**26** నవమి మ.1.32 భరణి ఉ.7.30 కృత్తిక తె.6.03 సా.వ.6.45ల8.16	
SAT శని ఉ.దు.6.35ల8.04 రా.కా.ఉ.9.23ల10.46	**6** పంచమి సా.5.10 పూర్వఫల్గుణి రా.1.20 ప.వ. 9.57ల11.29	**13** ద్వాదశి రా.11.52 అనూరాధ ప.10.14 సా.వ.4.32ల6.20కు	**20** తదియ మ.2.11 శతభిషం తె.5.31 ప.వ.11.17ల1.01 శూన్యతిథి	**27** దశమి ప.11.15 రోహిణి తె.4.05 రా.వ.8.44ల10.12	

ముఖ్య విషయములు

1. ____
2. ____
3. ____
4. ____
5. ____
6. ____
7. ____
8. ____
9. ____
10. ____
11. ____
12. ____
13. ____
14. ____
15. ____
16. ____
17. ____
18. ____
19. ____
20. ____
21. ____
22. ____
23. ____
24. ____
25. ____
26. ____
27. ____
28. ____
29. ____
30. ____
31. ____

11 ఉత్తరాషాఢకార్తె ఉ.7.18
24 శ్రవణకార్తె ప.9.31

ఆంగ్లసంవత్సరాది, మకరసంక్రాంతి, రథసప్తమి, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

బ్రహ్మశ్రీ పిడపర్తి వీరేశ్వరశాస్త్రి మరియు సోదరులచే రచింపబడినది. పొడగట్లపల్లి. ఫోన్: 08855-256064,9490879850,9299651639.

శ్రీహేమలంబ నామ సంవత్సర
